ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం RNI No:/2023/87888
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -72 పేజీలు - 08 వెల - 06/- మంగళవారం 24 జూన్ 2025





# విజన్ 2047 లక్ష్యంగా పాలన

## సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో చంద్రబాబు

- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో మార్పు చూపించాం
- మూడు రాజధానుల పేరుతో జగన్ వంచన
- రాజధాని లేకుండా చేసిన ఘనత వైకాపాది
- జగన్ దెబ్బకు పారిపోయిన పారిశ్రామిక వేత్తలు
- ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పోతున్నాం

**అమరావతి, జూన్ 23 ( రిపబ్లిక్ న్యూస్ ) :** డబుల్ ఇంజిన్ సర్కారు అధికారంలో ఉంటే ఎలా ఉంటుందో చూపించామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా పెట్టుకున్నామన్న ఆయన.. అన్నీ చేసేశామని చెప్పట్లేదని, ఊహించిన దానికంటే ఎక్కువే చేశామని తెలిపారు. ఏడాది పాలన సందర్భంగా అమరావతిలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో ఆయన మాట్లాడారు. మిగతాది 2లో...

# వైకాపా అరాచకాలను సహించేది లేదు

- గొంతులు కోస్తామంటే బెదిరిపోం
- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించం
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- అధికారంలో లేకున్నా వైకాపాది అరాచకమే
- అభివృద్ధి లక్ష్యంగా కూటమి ఏడాది పాలన



**అమరావతి, జూన్ 23 ( రిపబ్లిక్ న్యూస్ ) :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకుండావుండివుంటే ఎపి అధోగతి పాలయ్యేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. వైకాపా నేతలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలే ఇప్పుడూ చేస్తున్నారు. గొంతులు కోస్తామనే బెదిరింపులకు, తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు. మిగతాది 2లో...

# నా పర్యటనకు ఆంక్షలెందుకు?

సింగయ్య మృతి వ్యవహారంపై తొలిసారిగా స్పందించిన జగన్

- చంద్రబాబు రాజకీయాలను దిగజార్చారంటూ జగన్ ఫైర్
- ప్రభుత్వ వైఫల్యాల నుంచి దృష్టి మళ్లింపుకే కుట్రలు అంటూ ఆరోపణ
- మరణించిన కార్యకర్తల కుటుంబాలకు అండగా నిలిచామని వెల్లడి
- మీ పర్యటనల్లో మరణిస్తే మీరేం చేశారు? అంటూ చంద్రబాబుకు సూటి ప్రశ్న



2లో



4లో

# రాజధానిలో మరో ఆరు సంస్థలకు భూకేటాయింపులు

మంత్రివర్గ ఉపసంఘం సమావేశం తర్వాత ప్రెస్ మీట్ లో మంత్రి నారాయణ

# బనకచర్లపై వెనక్కి తగ్గం

## : మంత్రివర్గ నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు

- గోదావరిలో ఒక్క చుక్క నీటిని వదులుకోం
- కేంద్రం వద్ద అవే వాదనలు వినిపిస్తాం
- రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు అన్ని చర్యలు
- కోర్టు తీర్పు ప్రకారం స్థానిక ఎన్నికలు
- చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు ట్రిపుల్ఆర్‌కు ఆమోదం
- తెలంగాణ స్పోర్ట్స్ పాలసీకి ఆమోదం
- క్రీడా రిజర్వేషన్లు, పారితోషికాలు పెంపు
- కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలు
- కాళేశ్వరం కమిషన్‌కు మినిట్స్‌తో కూడిన సమాచారం
- రాష్ట్రవ్యాప్తంగా రైతుభరోసా విజయోత్సవాలు

2లో



# ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులు



2లో

ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
సమావేశంలో మంత్రులు టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, ఉన్నతాధికారులు భేటీ

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎస్ శాంతికుమారి వాంగ్మూలం

హైదరాబాద్ **జూన్ 23 ( రిపబ్లిక్ న్యూస్ ) :** తెలంగాణలో తీవ్ర కలకలం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు తాజాగా రాష్ట్ర ప్రభుత్వ మాజీ సీఎస్ శాంతి కుమారి, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి (పొలిటికల్) రఘునందన్ రావులను విచారించారు. వారిద్దరి నుంచి కీలక సమాచారం రాబట్టి, వాంగ్మూలాలను నమోదు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నిబంధనల ప్రకారం, ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ 1885, సెక్షన్ 5(2) కింద ఎవరి ఫోన్‌నైనా ట్యాప్ చేయాలంటే రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి లేదా డీజీపీ నుంచి అధికారిక అనుమతి తప్పనిసరి. దీంతో పాటుమిగతాది 2లో...



# అమెరికాపై ఇరాన్ ప్రతీకారం

## ఖతార్, ఇరాక్‌లోని యూఎస్ సైనిక స్థావరాలపై ఆరు క్షిపణులు..

- సమర్థంగా ఎదుర్కొన్న రక్షణ వ్యవస్థ
- గగనతలాన్ని మూసివేసిన ఖతార్.. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు
- అమెరికా మాపై ఎన్ని క్షిపణులు వేసిందో.. మేం కూడా అన్నే వేశాం: ఇరాన్
- ఖతార్‌కు ముందే సమాచారం.. ఇరాన్‌పై కొనసాగిన ఇజ్రాయెల్ దాడులు
- 15 జెట్లు, 6 ఎయిర్‌బేస్‌ల ధ్వంసం.. ఐఆర్‌జీసీ హెడ్‌క్వార్టర్స్‌పైనా క్షిపణులు



2లో

# విజన్ 2047లక్ష్యంగా పాలన

(మొదటి పేజి తరువాయి)

వైకాపా ప్రభుత్వ విధానాలతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయింది. మూడు రాజధానుల నమూనాతో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది. మూడు ముక్కలాటతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. పోలవరం పూర్తయితే రాష్ట్రానికి నీటి సమస్య సమసిపోతుంది. 2022-23కు నీతిఆయోగ్ నివేదిక ప్రకారం రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. వైకాపా హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారు.సీఎం పదవి తనకు కొత్తకాదని.. నాలుగుసార్లు సీఎం అయినట్లు గుర్తు చేశారు. ప్రతిసారీ సమర్థంగా పరిపాలించి సుపరిపాలన అందించానన్నారు. 'మూడు పార్టీలు కలిసి అధికారంలో ఉన్నా ఎలాంటి సమస్య రాలేదు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా చెప్పిన మాట నిలబెట్టుకుంటాం. సుపరిపాలన అందించేందుకు అధికారులు కూడా కలిసి రావాలని అన్నారు.

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు ముక్కలాటతో ఏపీకి రాజధాని లేకుండా చేశారని చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ విధానాలతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయిందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో స్వర్ణాంధ్ర విజన్- 2047ను లక్ష్యంగా పెట్టుకున్నామని ఉద్ఘాటించారు. పోలవరం పూర్తయితే ఏపీకి నీటి సమస్య సమసిపోతుందని వెల్లడించారు. వైసీపీ హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే నాలుగు సంతకాలు పెట్టానని గుర్తుచేశారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని ప్రకటించారు. వైసీపీ హయాంలో రెవెన్యూ రికార్డులను అస్తవ్యస్థం చేశారని ఆరోపించారు. 213 అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం పెడుతున్నామని ఉద్ఘాటించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.11,400 కోట్లు సాయం చేశామని చెప్పారు. అమరావతిని మళ్లీ పట్టాలెక్కించాం.. పూర్తి చేస్తామని మాటిచ్చారు. పోలవరం ప్రాజెక్ట్‌కు రూ.12,500 కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. విశాఖపట్నం రైల్వేజోన్ పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. తల్లికి వందనం హామీని పూర్తిగా నిలబెట్టుకున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం రూ.11,400 కోట్లు సాయం చేసింది. అమరావతిని మళ్లీ పట్టాలెక్కించాం.. పూర్తి చేస్తాం. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు కేటాయించారు. విశాఖ రైల్వే జోన్ పనులు జరుగుతున్నాయి. 'తల్లికి వందనం' హామీని పూర్తిగా నిలబెట్టుకున్నాం. అడ్మిషన్లు పూర్తయ్యాక ఒకటో తరగతి, ఇంటర్ విద్యార్థులకూ ఇస్తాం. 90 శాతం



రాయితీతో డ్రిప్ పరికరాలు ఇస్తున్నాం. సౌరశక్తి ఉత్పత్తి, వినియోగంపై విస్తృత ప్రచారం చేస్తున్నాం. ఆదరణ కింద ఎస్సీలు, బీసీలకు అండగా ఉన్నాం. హంద్రీనీవాకు ఒకే ఏడాది రూ.3,800 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పర్యాటకానికి పరిశ్రమ హోదా కల్పించాం. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ పేరుతో నియోజకవర్గానికో కేంద్రం ఏర్పాటు చేస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక ఆంత్రపెన్యూర్ రావాలి. అనేక కష్టాలున్నా.. 12.2 శాతం వృద్ధి రేటు సాధించాం. విజయవాడ, విశాఖ మెట్రోలకు అనుమతులు వస్తున్నాయి. మద్యం, ఇసుక విధానాలు కొత్తవి తెచ్చాం. ముందుకొచ్చిన పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్నాం. ఇప్పటివరకు 31 పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చాం అని వివరించారు. రాయలసీమలో ముఠా తగాదాలు తుదముట్టించాం. వైకాపా హయాంలో గంజాయిని పెంచి పోషించారు. మేం వచ్చాక గంజాయి పంటను పూర్తిగా నిర్మూలించాం. గంజాయి పండించినా, అమ్మినా, వాడినా కఠిన చర్యలు తప్పవు. రాజకీయ ముసుగులో నేరాలు చేయాలంటే నావద్ద కుదరవు. మేం అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు తీర్చాం. సమస్యలు అధిగమించేలా కార్యాచరణ తయారు చేస్తున్నాం. ప్రభుత్వ నిర్ణయాలను అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో అమలు చేయాలి. కొత్త రోడ్లు వేశాం. పాడైన రోడ్లకు మరమ్మతులు చేశాం. వచ్చే మూడేళ్లలో అమరావతిని ఒక స్థాయికి తీసుకెళ్తాం. ప్రారంభోత్సవానికి మళ్లీ మూడేళ్లలో రావాలని ప్రధాని మోదీని కోరాం అన్నారు. గోదావరి మిగులు జలాలు రెండు రాష్ట్రాలు వాడుకోవచ్చు. ఏటా 3వేల టీఎంసీలు సముద్రంలోకి పోతున్నాయి. ఎంతగా వాడుకున్న 200 టీఎంసీలు మాత్రమే వాడుకోగలం. బనకచర్ల వద్ద ఎవరికీ ఇబ్బంది లేదు. గోదావరి జలాల వినియోగంతో 2 రాష్ట్రాలు బాగుపడతాయి. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా మారుస్తాం. కోస్తాంధ్రను ఆక్వా కల్చర్ హబ్‌గా మారుస్తాం. ప్రజలపై ధరల భారం పడకుండా ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. అదే రోజున ఆటో డ్రైవర్లకు కూడా ఆర్థిక సాయం చేస్తాం. సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. ధనవంతుడు ఇంకా ధనికుడు అవుతున్నాడు. పేదవాడు ఇంకా పేదరికంలోకి వెళు_న్నాడు. మనతో పుట్టినవాళ్లు ఇంకా పేదరికంలోనే ఉన్నారు. సమాజం అండతోపైకి వచ్చినవారు తిరిగి సమాజానికి ఇవ్వాలి. బిల్‌గేట్స్ తన సంపదలో 99శాతం తిరిగి సమాజానికి ఇస్తున్నారు. సరైన సమయంలో సరైన సాయం చేస్తే.. అనేక మంది పైకి వస్తారు. పీ-4ను ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నా. ఈ కార్యక్రమంలో ధనికులు, పారిశ్రామికవేత్తలు, అధికారులు భాగస్వాములు కావాలి. రూ.9.34 లక్షల విలువైన ఎంవోయూలు చేశాం. కంపెనీలు వస్తే లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. పెట్టుబడిదారులకు వివిధ రకాల రాయితీలు ఇస్తున్నాం. వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం' అని చంద్రబాబు అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట ఏడాది పాలనపై జ్యోతి ప్రజ్వలన చేసి ఈ సదస్సును చంద్రబాబు, పవన్ కల్యాణ్, పురంధరేశ్వరి, లోకేష్ ప్రారంభించారు.

# ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో పెట్టుబడులు

**ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ పాలసీపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష**

**సమావేశంలో మంత్రులు టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్, ఉన్నతాధికారులు భేటీ**



**అమరావతి, జూన్ 23 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
ఆంధ్రప్రదేశ్‌లో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాన్ని మరింత బలోపేతం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం ఈ కీలక రంగానికి సంబంధించిన విధానంపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే ఐదేళ్లలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగంలో లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఒక సమగ్రమైన నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ రంగం ఎంతో కీలకమని, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ద్వారా మరిన్ని సంస్థలను ఆకర్షించవచ్చని అభిప్రాయపడ్డారు. నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకునేలా స్పష్టమైన కార్యాచరణతో, పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకరంగా నూతన పాలసీ ఉండాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే సంస్థలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ రంగంలో 23 సంస్థలు తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని, వీటి ద్వారా ఇప్పటికే సుమారు 22 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు సమకూరాయని సమావేశంలో అధికారులు వెల్లడించారు. ఈ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు అనువైన వ్యూహాలను సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో మంత్రులు టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్‌లతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నూతన పాలసీ ముసాయిదాను త్వరితగతిన పూర్తిచేసి, ఆమోదం కోసం కేబినెట్ ముందు ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## వైకాపా అరాచకాలను సహించేది లేదు

(మొదటి పేజి తరువాయి)

వైకాపాకి ప్రతిపక్షానికి కావాల్సిన సంఖ్య కూడా లేదు. ప్రతిపక్ష హోదా దక్కని వైకాపా వైఖరిలో ఏ మాత్రం మార్పు రాలేదు. శాంతిభద్రతల విషయంలో ఏమాత్రం ఉపేక్షించేది లేదు. మేం చట్టబద్ధంగా వ్యవహరించాలి కాబట్టి పద్ధతిగా ఉంటున్నాం. ఎన్నో దెబ్బలు తిని, ఇక్కడి వరకు వచ్చాం. పిచ్చివేషాలు వేస్తే తొక్కి నారతీస్తాం. ప్రజల్లో భయాందోళన కలిగించాలని చూస్తే సహించం' అని పవన్ హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం విజయవంతంగా ఏడాది పాలన పూర్తి చేసుకుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తాను ఎప్పుడూ రాష్ట్రం బాగుకోసమే ఆలోచిస్తానని, 2019లో అధికారం లోకి వచ్చిన ప్రభుత్వం విధ్వంస పాలన చేసిందని తెలిపారు. ఏడాది పాలనపై కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో ఆయన మాట్లాడారు. 'వైకాపా పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. అధికారులు కూడా భయపడేవారు. ఆఖరికి చంద్రబాబును కూడా అనేక రకాలుగా వేధించారు. వైకాపా పాలన చూశాక ఏపీకి అసలు వెలుగు వస్తుందా? అని అనుకున్నా. కూటమి ప్రభుత్వం రాకుంటే ఏపీ ఏమయ్యేదో అనిపించింది. కుటుంబ సభ్యులతో సహా మమ్మల్ని అనేక ఇబ్బందులు పెట్టారు.సుపరిపాలన అందించాలనే లక్ష్యంతో అందరం ముందుకొచ్చాం. మా పోరాటాన్ని ప్రజలు గుర్తించి మాకు అండగా నిలిచారు. ప్రధాని మోదీ రాష్ట్రానికి అండగా ఉన్నారు. కుదేలైన ఆర్థిక వ్యవస్థను చంద్రబాబు గాడిన పెడుతున్నారు. ఏడాది కాలంలో రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టాం. వైకాపా ప్రభుత్వం ,ఎస్సీ, ఎస్టీ సబ్‌ఎ÷-లాన్ నిధులను పక్కదారి పట్టించింది. గ్రామపంచాయతీలకు ఇచ్చే నిధులు పెంచాం. పల్లెపండగ ద్వారా గ్రామీణ రోడ్లకు మహర్దశ తెచ్చాం అన్నారు.

# బనకచర్లపై వెనక్కితగ్గం

హైదరాబాద్ **జూన్ 23 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
"గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో వెనక్కి తగ్గం. చట్టబద్ధంగా రాష్ట్రానికి రావాల్సిన ఒక్క నీటి చుక్కను కూడా వదిలిపెట్టం. ఈ మేరకు జులై మొదటి వారంలో కేంద్రం వద్ద జరిగే చర్చల్లో బలమైన వాదనలు వినిపించాలి" అని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయి చింది. అలాగే కాళేశ్వరం అవినీతిపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ అడిగిన సమాచారాన్ని నిర్దేశిత గడువులోగా అందించేందుకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గ సమావేశం జరిగింది. అనేక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఆ వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి మీడియాకు వివరించారు. గత బీఆర్ఎస్ సర్కార్ 2016లో అపెక్స్ కమిటీలో 400 టీఎంసీలను లిఫ్ట్ చేయడానికి ఏపీకి అనుమతి ఇచ్చిందనీ, వాస్తవాలను పక్కన పెట్టి బనకచర్ల బంకను తమ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని మంత్రులు చెప్పారు. ఈ ప్రాజెక్టు విషయంలో చట్టపరంగా, న్యాయపరంగా ముందుకెళ్లాలని మంత్రివర్గం నిర్ణయించింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ఈనెల 30లోపు కమిషన్‌కు మినిట్స్‌తో సహా పూర్తి వివరాలు ఇవ్వాలని నిర్ణయించారు. 2036 ఒలింపిక్స్ లక్ష్యంగా నూతన క్రీడా పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. క్రీడా కోటాలో రిజర్వేషన్లు పెంచాలని, క్రీడాకారులను ప్రోత్సహించేలా పారితోషికాలు ఇవ్వాలని నిర్ణయించారు. చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201కి.మీ., మేర ట్రిబుల్ ఆర్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంగళవారం నాటికి రైతులందరికీ రైతుభరోసా పూర్తవుతుందనీ, 9 రోజుల్లో రూ. 9 వేల కోట్ల మొత్తాన్ని రైతులకు అందజేశామని మంత్రులు తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద రైతుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని మంత్రులు తెలిపారు. అలాగే అన్ని మండల కేంద్రాల్లోనూ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. బనకచర్లపై చర్చలకు ఏపీ సీఎం చంద్రబాబునాయుడిని ఆహ్వానించాలనే అంశం మంత్రివర్గంలో ప్రస్తావనకు రాలేదని సమాచారం. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలను నవంబర్ 9న ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్ర విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించేందుకు గతంలో రెండు రాష్ట్రాల ఉన్నతాధికారులతో రెండు కమిటీలను ఏర్పాటు చేశారనీ, ప్రస్తుతం ఆ కమిటీల స్థాయిలో చర్చలు జరపాలని మంత్రివర్గం నిర్ణయించింది. అలాగే ప్రతి నెలా రెండు సార్లు మంత్రివర్గ సమావేశం జరపాలని తీర్మానించారు. కేంద్ర ప్రభుత్వ నిర్దేశిత విజన్ 2047 కు అనుగుణంగా రాష్ట్రం ప్రభుత్వం తన లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ముందుకెళ్లాలనీ, దానికోసం సలహా మండలి ఏర్పాటు చేయాలని మంత్రివర్గంలో నిర్ణయించారు. డిసెంబరు 9న తెలంగాణ రైజింగ్ 2047 విజన్ పాలసీని ఆవిష్కరించాలని నిర్ణయించారు. మహబూబ్‌నగర్‌లో బాసర ట్రిబుల్‌ఐటీ క్యాంపస్ ఏర్పాటు, హుస్నాబాద్‌లో శాతవాహన యూనివర్సిటీ క్యాంపస్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపినట్టు వివరించారు. క్యాన్సర్‌పై అవగాహన కోసం ఆ రంగంలో ప్రముఖ వైద్యులు నోరి దత్తాత్రేయుడిని సలహాదారుగా నియమించాలని నిర్ణయించారు. సంగారెడ్డి జిల్లాలో రెండు కొత్త మున్సిపాల్టీలు ఏర్పాటు, ఇస్నాపూర్ మున్సిపాలిటీ అప్‌గ్రేడ్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికల అంశం కోర్టు పరిధిలో ఉందనీ, కోర్టు తీర్పు

# నా పర్యటనకు ఆంక్షలెందుకు?

**అమరావతి, జూన్ 23 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
పల్నాడు జిల్లా పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి మృతి తీవ్ర వివాదాస్పదం అయిన నేపథ్యంలో వైసీపీ అధినేత జగన్ సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చంద్రబాబు తన తీరుతో రాజకీయాలను మరింత దిగజార్చారని ఆరోపిస్తూ, పలు కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.తన పర్యటనలపై ఆంక్షలు ఎందుకు విధిస్తున్నారని, కార్యకర్తలు తనను కలవకుండా ఎందుకు కట్టడి చేస్తున్నారని జగన్ ప్రశ్నించారు. "గతంలో మీరు గానీ, మీ మిత్రుడు పవన్ కల్యాణ్ గానీ పర్యటనలు చేసినప్పుడు మేమెప్పుడైనా ఇలాంటి ఆంక్షలు విధించామా?" అని నిలదీశారు. ప్రతిపక్ష నాయకుడిగా పార్టీ కార్యకర్తల ఇళ్లకు వెళ్లడం, రైతులు, ప్రజలకు సంఘీభావం తెలపడం తప్పా అని ప్రశ్నించారు.జడ్ ప్లస్ కేటగిరీ భద్రత అనేది మాజీ ముఖ్యమంత్రులకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని, దానిని తమకు నచ్చినప్పుడు ఉపసంహరించుకునే అధికారం ఏ ప్రభుత్వానికీ ఉండదని జగన్ స్పష్టం చేశారు. "మీకు మూడ్ వచ్చినప్పుడు భద్రత ఇస్తాం, లేనప్పుడు ఉపసంహరించుకుంటాం అనడానికి ఇది మీ ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉండదు. ఇది నాకైనా, మీకైనా వర్తించే ప్రోటోకాల్" అని స్పష్టం చేశారు. జడ్ ప్లస్ భద్రత కలిగిన మాజీ ముఖ్యమంత్రి పర్యటన గురించి ముందుగానే సమాచారం ఇచ్చిన తర్వాత, అందుకు తగిన భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉంటుందని గుర్తుచేశారు.తన పర్యటన సందర్భంగా రూట్ మ్యాప్ ఇచ్చినప్పటికీ, పైలట్ వాహనాలు, రోప్ పార్టీలు వంటి భద్రతా ఏర్పాట్లు ఎందుకు కొరవడ్డాయని జగన్ ప్రశ్నించారు. "జనం ఎక్కువగా ఉన్నప్పుడు, జడ్ ప్లస్ భద్రత ఉన్న మాజీ ముఖ్యమంత్రి వాహనం చుట్టూ రోప్ పార్టీ ఉండాల్సిన అవసరం లేదా? ఒకవేళ భద్రత కల్పించి ఉంటే, వాహనం కింద మనుషులు ఎలా పడగలుగుతారు? మీరు భద్రత కల్పించలేదన్నది నిజమా, లేక వాహనం కింద ఎవరూ పడలేదన్నది నిజమా?" అని ఆయన నిలదీశారు.జడ్ ప్లస్ భద్రత ఉన్న మాజీ ముఖ్యమంత్రికి బుల్లెట్ ప్రూఫ్ వాహనం, ప్రభుత్వ డ్రైవర్‌ను కేటాయించడం కూడా ప్రోటోకాల్‌లో భాగమేనని జగన్ తెలిపారు. "మీరు సరైన బుల్లెట్ ప్రూఫ్ వాహనం ఇవ్వకపోతే, ప్రభుత్వ అనుమతితో నా సొంత డబ్బుతో వాహనం కొనుక్కున్నాను. డ్రైవర్‌ను మీరే ఇచ్చారు. మరి మీ ప్రభుత్వ డ్రైవర్ నడుపుతున్న వాహనానికి, మీరు ఏర్పాటు చేయాల్సిన పైలట్, రోప్ పార్టీల భద్రతా ఏర్పాట్లకు మీదే కదా బాధ్యత?" అని ప్రశ్నించారు. ఈ ఘటనపై ఆరోజు ఎస్పీ ఇచ్చిన స్టేట్‌మెంట్ సంగతి ఏమిటని కూడా జగన్ ప్రస్తావించారు. ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే చంద్రబాబు ఇటువంటి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని జగన్ ఆరోపించారు. "గతంలో మీరు ఇచ్చిన హామీలు, బాండ్లు, మేనిఫెస్టోలోని అబద్ధాలు, మోసాలను నేను ప్రెస్ మీట్ పెట్టి బయటపెట్టాను. మీ పాలనా వైఫల్యాలు, రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో మీరు చేస్తున్న భయంకర పాలన, రాష్ట్రంలో విచ్చలవిడి అవినీతి, ఖజానాకు జరుగుతున్న నష్టం, రైతులు, అక్కచెల్లెమ్మలు, పిల్లల బతుకులు అతలాకుతలం అవుతున్న తీరును ఎత్తిచూపితే, వాటికి సమాధానం చెప్పలేక, ప్రజల్లో మీపై ఉన్న వ్యతిరేకతను, నాపై ఉన్న ప్రేమను చూసి తట్టుకోలేక, మీరు మరింత దిగజారి డైవర్షన్ రాజకీయాలు చేయడం హేయమైన చర్య" అని జగన్ విమర్శించారు. ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకుని మారాలని హితవు పలికారు.సత్తెనపల్లి నియోజకవర్గం రెంటపాల గ్రామానికి వెళ్లి తిరిగి వస్తున్నప్పుడు జరిగిన దురదృష్టకర ఘటన తన దృష్టికి వచ్చిందని జగన్ తెలిపారు. "వెంటనే మా పార్టీ ప్రత్తిపాడు ఇన్‌ఛార్జి బాలసాని కిరణ్, మాజీ మంత్రి అంబటి రాంబాబుతో పాటు ఇతర నాయకులు ఆస్పత్రికి చేరుకున్నారని తెలిసింది. మరుసటి రోజు నేను కూడా ఆ కుటుంబాన్ని పరామర్శించి, రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ఆదేశించాను. ఒక మనిషిని కోల్పోయిన కుటుంబానికి చేతనైనంత సహాయం చేయడం మా బాధ్యత. మరణించిన వ్యక్తి మమ్మల్ని అభిమానించే వ్యక్తి అయినప్పుడు ఆ బాధ్యత మరింత పెరుగుతుంది. ఇదే పర్యటనలో గుండెపోటుతో మరణించిన మరో అభిమాని విషయంలోనూ ఇలాగే స్పందించాం. అయినా మాపై విషప్రచారం చేస్తున్నారు. మానవత్వం, నైతికత గురించి మీరు పాఠాలు చెప్పడమే ఆశ్చర్యం" అని జగన్ అన్నారు."చంద్రబాబు గారూ, మీ పర్యటనలు, మీటింగులలో చనిపోయిన వారి విషయంలో మీరేం చేశారు? ఎంత చేశారు? మీరా మానవత్వం, నైతికత గురించి మాట్లాడేది? ఇప్పటికైనా మారండి!" అంటూ జగన్ తన ప్రశ్నలను ముగించారు.

## అమెరికాపై ఇరాన్ ప్రతీకారం

**టెల్‌అవీవ్/టెహ్రాన్, జూన్ 23:** తమ అణు కేంద్రాలపై బీ2 బాంబర్లతో విరుచుకుపడ్డ అమెరికాపై ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న ఇరాన్.. సోమవారం రాత్రి ప్రతీకార దాడులను ప్రారంభించింది. ఖతార్, ఇరాక్‌లోని అమెరికా బేస్‌లపై ఆరు క్షిపణులతో దాడులు జరిపింది. పశ్చిమాసియాలో అమెరికా మోహరించిన గగనతల రక్షణ వ్యవస్థలు వెనువెంటనే స్పందించి, ఇరాన్ దాడులను సమర్థంగా అడ్డుకున్నా.. తాజా పరిణామాలతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వెనువెంటనే ఖతార్‌తోపాటు.. బహ్రెయిన్, కువైత్, ఇరాక్‌లోని గగనతల వ్యవస్థలను అమెరికా యాక్టివేట్ చేసింది. సైరన్లు మోగాయి. ఖతార్, కువైత్‌లు తమ గగనతలాన్ని మూసివేశాయి. ఖతార్‌లోని అల్-ఉదైద్‌లో ఉన్న అమెరికా బేస్(గల్ఫ్‌లోనే అమెరికాకు చెందిన అతిపెద్ద ఎయిర్‌వేస్)ను తమ క్షిపణులు తాకినట్లు ఇరాన్ సైన్యం ప్రకటించింది. తమ ఆపరేషన్‌కు 'ద బ్లెస్సింగ్ ఆఫ్ విక్టరీ'గా నామకరణం చేసినట్లు తెలిపింది. "ఇరాన్‌పై అమెరికా ఎన్ని బాంబులు వేసిందో.. అంతే సంఖ్యలో మేము అమెరికా బేస్‌లపై క్షిపణులను ప్రయోగించాం" అంటూ ఓ ప్రకటన చేసింది. ఈ దాడులపై ఖతార్‌కు ముందుగానే సమాచారం అందించామని వివరించింది.అయితే.. వైట్‌హౌస్ వర్గాలు తమ గగనతల రక్షణ వ్యవస్థలు ఇరాన్ క్షిపణులను సమర్థంగా ఎదుర్కొన్నట్లు తెలిపాయి. ఇరాన్ నుంచి మధ్య, దీర్ఘశ్రేణి క్షిపణులు వచ్చినట్లు నిర్ధారించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సిచ్యువేషన్ రూమ్ నుంచి పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు వివరించాయి. కాగా.. ఖతార్, ఇరాక్‌తోపాటు.. బహ్రెయిన్, కువైత్‌లోని అమెరికా బేస్‌లపైనా దాడులు జరిగినట్లు ఇరాన్, ఇజ్రాయెల్ మీడియాలు నివేదించాయి. ఇరాన్ దాడులపై ఖతార్ తీవ్రంగా స్పందించింది. ఇరాన్‌కు తగిన గుణపాఠం చెబుతామని ప్రకటించింది. ఈ దాడులను సౌదీ అరేబియా ఖండించింది. కాగా.. దోహాలోని భారతీయులు జాగ్రత్తగా ఉండాలని భారత ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. వీలైనంతగా ఇళ్లలోనే ఉండాలని సూచించింది. ఖతార్‌లోని భారతీయ రాయబార కార్యాలయంతో టచ్‌లో ఉండాలని కోరింది. ఫోర్డో అణుకేంద్రానికి దారితీసే మార్గాలను ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస(ఐడీఎఫ్) ధ్వంసం చేసింది. రాజకీయ ఖైదీలు, విదేశీయులను నిర్బంధించే టెహ్రాన్‌లోని ఎవిన్ జైలును ఇజ్రాయెల్ డ్రోన్లు బద్దలు కొట్టగా.. అందులో బందీలుగా ఉన్న వారికి స్వేచ్ఛను ప్రసాదించినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ తన ప్రతీకారదాడులను కొనసాగించగా.. టెల్‌అవీవ్ శివార్లలో పలు భవనాలు ధ్వంసమయ్యాయి. అటు ఇరాన్ విదేశాంగ మంత్రి అరాఘ్చి రష్యా అధినేత పుతిన్‌తో భేటీ అయ్యారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎస్ శాంతికుమారి వాంగ్మూలం

(మొదటి పేజి తరువాయి)

కేంద్ర ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ విభాగం (డాట్) నుంచి కూడా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ట్యాప్ చేయాలనుకుంటున్న ఫోన్ నెంబర్ల జాబితాను ముందుగా ఒక రివ్యూ కమిటీ క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. ఆ కమిటీ ఆమోదం తెలిపిన తర్వాతే అనుమతి కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో, ప్రభాకర్ రావు నేతృత్వంలోని రాష్ట్ర ప్రత్యేక నిఘా విభాగం (ఎస్ఐబీ) సుమారు 618 ఫోన్ నెంబర్లను ట్యాపింగ్ చేసేందుకు రివ్యూ కమిటీకి ప్రతిపాదించినట్లు సమాచారం. అప్పట్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శాంతి కుమారి, ఆ జాబితాను టెలికం అనుమతుల నిమిత్తం డాట్‌కు పంపారని సిట్ దర్యాప్తులో వెల్లడైనట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

# జర్నలిస్టుల పిల్లలకు విద్య రాయితీ అందించాలి





**కర్నూలు ప్రతినిధి జూన్ 23 (రిపబ్లిక్కు న్యూస్)**జర్నలిస్టుల పిల్లలకు విద్యా రాయితీ అందించాలని యుజెఎఫ్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ డిమాండ్ చేశారు. సోమవారం కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డి.ఆర్.ఓ వెంకటేశ్వర్లను కలిసి యునైటెడ్ జర్నలిస్ట్ ఫారం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా.. యుజెఎఫ్ నాయకులు రామాంజనేయులు మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు స్కూల్లో మరియు కాలేజీల్లో విద్యార్థిని అందించాలని కోరారు. అలాగే అక్రిడేషన్ సంబంధం లేకుండా ప్రతి జర్నలిస్టుకు 50% విద్యా రాయితీ ఇవ్వాలని కోరారు. సమాజం కోసం జర్నలిస్టులు ఎంతో కృషి చేస్తున్నారని సరైన జీతాలు లేకుండా జర్నలిస్టులో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. కావున జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించి అందరికీ అక్కడేషన్లు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టులకు ఇంటి స్థలలో మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# యస్.వి. మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన బుట్టా ప్రతుల్

**కర్నూలు, ప్రతినిధి జూన్ 23(రిపబ్లిక్ న్యూస్)**



ఎమ్మిగనూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు యస్.వి. మోహన్ రెడ్డి రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్మాణ దిశగా జరుగుతున్న కార్యకలాపాలు, భవిష్యత్ కార్యాచరణపై వారు సందర్శన సందర్భంగా కీలకంగా చర్చించారు. కార్యకర్తలంతా ఒకే తాటిపై కదలాలనే సంకల్పంతో, మన్నించిన నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి పి. రాజరత్నం , కర్నూలు జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు ఎద్దుల శివారెడ్డి , ఎమ్మిగనూరు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షుడు డి. నజీర్ అహమ్మద్ ,జిల్లా చేనేత విభాగ అధ్యక్షుడు ఎం.కె. శివ ప్రసాద్ , యువ నాయకులు బి. బసిరెడ్డి,శ్రీ బోయ రాజు,శ్రీ సూర్యప్రకాశ్ రెడ్డి,శ్రీ జహంగీర్, 15వ వార్డు ఇంచార్జ్ శ్రీ సయ్యద్ ఫయాజ్, నియోజకవర్గ సోషల్ మీడియా సభ్యులు ఎన్.యండి. షరీఫ్,శ్రీ కదిరికోట రాజు,శ్రీ జశ్వంత్, ఇబ్రహీంపురం ప్రకాష్ రెడ్డి, శివారెడ్డి, కె. గోవిందు,శ్రీ హెచ్.బాపురం చిన్న రాముడు, ఇంద్రసేనారెడ్డి,శ్రీ జి. సురేష్, బి. నాగేష్,శ్రీ బి.యం. వీరేష్, జోహారపురం మల్లి,శ్రీ భారత్ రెడ్డి, సోహెల్,శ్రీ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 400వ షోరూంను ప్రారంభించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్



**విజయవాడ,::- ప్రతినిధి జూన్ 23 ( రిపబ్లిక్ న్యూస్ )** ప్రపంచంలోనే అతి పెద్ద రిటైల్ ఆభరణాల వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ % డైమండ్స్, తమ 400వ షోరూం ప్రారంభోత్సవంతో, అంతర్జాతీయంగా స్థాయిలో ఒక గొప్ప మైలురాయిని చేరుకుంది, ఈ సందర్భాన్ని సగర్వంగా వేడుక చేసుకుంది. మలబార్ యొక్క 400వ షోరూం ప్రారంభోత్సవం అనేది, భారతదేశం మరియు ప్రపంచ వ్యాప్తంగా మలబార్ ఉనికిని మరింతగా పెంచే లక్ష్యంతో కూడిన విస్తృతమైన, ప్రతిష్టాత్మక వృద్ధి వ్యూహంలో భాగం. ప్రస్తుతం 63,000 కోట్ల టర్నోవర్ మరియు 13 దేశాలలో ఉనికి కలిగిన మలబార్, తమ బ్రాండ్ ఆదాయాన్ని 78,000 కోట్ల రుపాయలకు పెంచాలని మరియు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 15 దేశాలు మరియు భారత దేశంలోని 22 రాష్ట్రాలు మరియు 3 కేంద్రపాలిత ప్రాంతాలు తమ ఉనికిని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.మలబార్ తన రిటైల్ వ్యాపారాన్ని విస్తరిస్తున్న కొద్దీ, ఉపాధి సృష్టించడానికి కట్టుబడి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 27,250 మంది నిర్వహణ బృంద సభ్యులతో తమ శ్రామిక శక్తిని విస్తరించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. ఈ షోరూము ప్రారంభోత్సవం సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహ్మద్ మాట్లాడుతూ, "నోయిడాలో మా 400వ షోరూమ్‌ను ప్రారంభించడం పట్ల మేము చాలా సంతోషంగా ఉన్నాం. ఈ మైలురాయి మా వృద్ధి ఆశయాలకు నిదర్శనం. భారతదేశం, ప్రపంచ వ్యాప్తంగా నంబర్ 1 గ్లోబల్ జ్యువెలరీ రిటైలర్గా పేరుగాంచాలంటే మా ప్రయాణంలో నిరంతరం విస్తరిస్తున్న మా అడుగుజాడలను సూచిస్తుంది. మా లక్ష్యాన్ని చేరుకోవడంలో ప్రముఖ పాత్ర పోషించిన మా కస్టమర్‌లు, నిర్వహణ బృందం సభ్యులు, వాటాదారులు మరియు ఇతర స్టేక్ హోల్డర్స్ అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు చెప్తున్నాను. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 60 కొత్త షోరూమ్‌లు మరియు తయారీ యూనిట్లను స్థాపించడం మరియు 78,000 కోట్ల రూపాయల టర్నోవర్ను సాధించడం లక్ష్యంగా పెట్టుకుంది పొంది, వృద్ధిని పెంచడానికి 5,000 కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడి పెట్టడం కోసం ఒక సమగ్ర వ్యాపార వ్యూహాన్ని అమలు చేస్తున్నాము." అన్నారు.

# పెంచికలపాడు విశ్వ భారతి హాస్పిటల్ మానసిక ఆరోగ్య విభాగాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి





**కర్నూలు ప్రతినిధి జూన్ 23 (రిపబ్లిక్ న్యూస్)**జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి సోమవారం పెంచికలపాడు నందుగల విశ్వభారతి జనరల్ ఆసుపత్రిలోని మానసిక వికలాంగుల విభాగాన్ని తనిఖీ చేయడం జరిగింది. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో మానసిక వికలాంగుల సంక్షేమం కొరకు, వారికి న్యాయ సహాయం అందించడం కోసం LSUM కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. అనంతరం వార్డు నందు మానసిక వికలాంగులను కలిసి మాట్లాడారు న్యాయపరమైన హక్కుల గురించి తెలియజేశారు. వికలాంగుల ఆరోగ్య మరియు సంరక్షణ గురించి అందుతున్న ఆహార, వైద్య సదుపాయాల గురించి అక్కడి సిబ్బందిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ భారతి హాస్పిటల్ డాక్టర్ మహేంద్ర కుమార్, డాక్టర్ శివ శంకర్ రెడ్డి సైక్రియాటిస్ట్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# భావితరాలకు స్ఫూర్తి ఒలంపిక్ జ్యోతి

**- ఒలింపిక్ పరుగు లో పాల్గొన్న 2500 మంది క్రీడాకారులు.**

**- విజేతలకు బహుమతులను ప్రదానం చేసిన మాజీ మంత్రి కె యి ప్రభాకర్,డీఈఓ శామ్యూల్ పాల్.**





**కర్నూలు ప్రతినిధి జూన్ 23 (రిపబ్లిక్ న్యూస్)**

ఒలంపిక్స్ ఇచ్చిన స్ఫూర్తితో భావితరాలకు క్రీడల పట్ల చైతన్యం తెచ్చేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని కర్నూలు ఒలంపిక్ సంఘం చైర్మన్,మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ అభిప్రాయపడ్డారు.సోమవారం కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం ఆధ్వర్యంలో అట్టహాసంగా ఒలంపిక్ రన్ వేడుకలను నిర్వహించారు. ముందుగా పాత నగరంలోని ఓల్డ్ టౌన్ నందు ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి అవినాష్ శెట్టి ఆధ్వర్యంలో పరుగును ప్రారంభించారు.రెండవ కేంద్రమైన కర్నూలు అవుట్డోర్ స్టేడియం నందు మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, జిల్లా ఒలంపిక్ సంఘం సీఈవో విజయ్ కుమార్, నిర్వహణ కార్యదర్శి పి సునీల్ కుమార్ , జిల్లా హ్యాండ్ బాల్ సంఘం కార్యదర్శి డాక్టర్ రుద్రా రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీని ప్రారంభించారు.మూడవ కూడలి అయిన ఏపీఎస్పీ రెండవ బెటాలియన్ డి.ఎస్.పి మెహబూబ్ భాష పరుగును ప్రారంభించారు. నాలుగవ ప్రాంతమైన బిర్లా గేట్ వద్ద ఉన్న కాన ఖజానా వద్ద జిల్లా ఒలంపిక్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు, పి.ఈ.టి ల అధ్యక్షుడు జోసఫ్ లక్ష్మయ్య లు పరుగు ప్రారంభించారు. ఐదవ కూడలి అయిన చిన్నమ్మ సర్కిల్ వద్ద క్రీడా సంఘాల ప్రతినిధులు వేటరన్ సంఘం కార్యాదర్శి రవికుమార్, ఈశ్వర్ నాయుడు ల ఆధ్వర్యంలో పరుగున ప్రారంభించారు. అన్ని ప్రాంతాల్లో ప్రారంభమైన పరుగు రాజ్ విహార్ చేరుకొని అక్కడ సమూహంగా ఏర్పడి క్రీడా జ్యోతులతో అతిథులు కర్నూల్ ఔట్ డోర్ స్టేడియం చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లాలో క్రీడా చైతన్యం నింపేందుకు గత 15 సంవత్సరాలకు కర్నూల్ నగరంలో రాజకీయాలకు అతీతంగా ఒలంపిక్ పరుగును నిర్వహిస్తున్నామన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ పరుగులో పాల్గొని విజయవంతం చేయడం ఆనందదాయకమన్నారు. క్రీడలకు కర్నూల్ పట్టింది పేరు అని , ఒలింపిక్ పరుగు నిర్వహణ లో రాష్ట్రంలోనే కర్నూల్ ప్రథమం అన్నారు , జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ మాట్లాడుతూ క్రీడాకారులు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని తాము ఎంచుకున్న క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు.ప్రపంచంలో ఎక్కడ చూసినా క్రీడాకారుడికి లభించిన గుర్తింపు ఏ ఇతరులకి లభించదని అన్నారు.మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శమంతకమని మాట్లాడుతూ క్రీడాకారులు ప్రతిరోజు కొంత సమయాన్ని క్రీడ సాధనకు కేటాయి స్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.క్రీడల్లో పాల్గొని వాటి ద్వారా వచ్చే ప్రశంసా పత్రాలతో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలను సాధించవచ్చు అన్నారు. అనంతరం అంతర్ పాఠశాలల పోటీల్లో గెలుపొందిన విజేతలకు అతిథులు బహుమతులను అందజేశారు. పలు విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు నృత్య ప్రదర్శన చూపరులకు కనువిందు చేసాయి, విశేషంగా ఆకట్టుకున్నాయి. ఐదు ప్రాంతాల నుంచి సుమారు మూడు వేల మంది క్రీడాకారులు పరుగులో పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ అధ్యక్షుడు దీప్తి , కన్వీనర్ యాని ప్రతాప్, కర్నూల్ బార్ కౌన్సిల్ అధ్యక్షులు హరినాథ్ చౌదరి, బాక్సింగ్ అధ్యక్షుడు గంగాధర్ గౌడ్ స్కేటింగ్ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, ఉషా శ్రీనివాసులు, పిఈటి లు సత్య, లోకేష్, శ్యామ్, ఆరిఫ్, జిల్లా తెక్వండో సభ్యులు వీరేశ్ బాబు, శివ, విజయ డైరీ మేనేజర్, జిల అపోపా సభ్యులు, సాయి స్పోర్ట్స్ సెంటర్ క్రీడాకారులు, పలువురు పి ఈ టి లు క్రీడ సంఘాల ప్రతినిధులు క్రీడకారులు క్రీడాభిమానులు, పాల్గొని ఒలింపిక్ పెరుగును జయప్రదం చేశారు ,

# వందల ఎకరాల భూములు ఉన్నాయన్న పేరుతో తల్లికి వందనం ఎగ్గొట్టడం న్యాయమా

**తక్షణమే పేదల పేర్లపై నమోదైన భూములను తొలగించి తల్లికి వందనం నిధులను వారి ఖాతాలో జమ చేయాలి**

**ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న డిమాండ్**





**ఓర్వకల్లు ప్రతినిధి(రిపబ్లిక్ న్యూస్ జూన్ 23)**

ఈరోజు వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో లొద్ది పల్లె, నన్నూరు, మీది వేముల ఇతర గ్రామాల తల్లికి వందనం డబ్బులు పడినవి బాధితులతో ఓర్వకల్లు తాసిల్దార్ సతీష్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న ఎమ్మార్పీఎస్ నియోజకవర్గం అధ్యక్షులు గుండమయ లబ్ధిదారులు ఆంజనేయులు ,లింగేశ్వరుడు, పాల్గొన్నారు ఈ సందర్భంగా బి నాగన్న మాట్లాడుతూ గ్రామాలలో అత్యంత వెనుకబడిన తరగతుల పేదలు చదువుకున్న విద్యార్థులకు తల్లికి వందనం డబ్బులు ఇవ్వకుండా ఈ విధంగా వందల ఎకరాల భూములను వాళ్ల పేర్లతో నమోదు చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ఆవేదన వ్యక్తం చేశారు ఆ భూములను సబ్ డివిజన్ చేయనంత మాత్రాన వారికే ఆ భూములు ఉంటాయా అని ప్రశ్నించారు రకరకాల పేర్లతో తల్లికి వందనం డబ్బులను ఎగ్గొట్టేందుకే ఈ విధంగా కూటమి ప్రభుత్వం చేస్తుందని అనుకోవాల్సి వస్తుందని అన్నారు ఇప్పటికైనా మండలంలో ఎవరెవరు తల్లికి వందనం రాక బాధపడుతున్నారో వారందరినీ గుర్తించి వారి పేర్లతో ఉన్న భూములను తొలగించి వారికి తల్లికి వందనం డబ్బులు ఖాతాల్లో పడే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయబడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నన్నూరు ,లొద్ది పల్లె, మీది వేముల గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు

# విద్యార్థుల భద్రత పట్టించుకోని ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బస్సులను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సీజ్ చేయాలి.

**-రిపబ్లికన్ స్టూడెంట్ ఫెడరేషను జిల్లా కార్యదర్శి మహేష్**



**కర్నూలు ప్రతినిధి జూన్ 23 (రిపబ్లిక్ న్యూస్)**

బస్సుల ఫీజుల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తూ విద్యార్థులు భద్రత విషయంలో పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న కండిషన్ లేని ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల బస్సులను రవాణా శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సీజ్ చేయాలని కర్నూలు జిల్లా ఇన్చార్జ్ డిఆర్ఓ వెంకటేశ్వర్లు సార్ గారికీ పబ్లిక్ గ్రీవెన్స్ లో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రిపబ్లికన్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ.కర్నూల్ జిల్లా వ్యాప్తంగా వున్నా ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు డొనేషన్ల పేరుతో విద్యార్థులు వారి తల్లిదండ్రుల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ,మరోవైపు బస్సుల ఫీజుల పేరుతో తక్కువ కిలోమీటర్ల గాను వేలాది రూపాయలు వసూలు చేస్తూ విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారని, ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల బస్సులు కాలం చెల్లిన మరియు సామర్థ్యం లేని బస్సులు అనేకంగా ఉన్నాయని, ఫిట్నెస్ పరీక్షల్లో నిర్వహించకుండా బస్సులు తిరుగుతున్నాయని, పలు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల అయితే తక్కువ జీతం ఇస్తూ డ్రైవర్లను నియమించుకొని లైసెన్సులు లేకుండా కొనసాగిస్తూ వారి శ్రమను వాడుకుంటున్నారని, బస్సులో సహాయకుడిగా విధిగా నియమించాల్సి ఉండగా నియమించలేదని,జిల్లాలో ప్రతి ఒక్క విద్యాసంస్థల బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్టును ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రస్తుతం అవి కనబడలేదు అనీ అన్నారు. మోటార్ వాహనాల చట్టానికి విరుద్ధంగా వాహన పర్మిట్, ఫిట్నెస్,కాలుష్య నియంత్రణ, బీమా,డ్రైవర్ లైసెన్స్ పత్రాలు బస్సులో నిత్యం ఉండాలని అవి ఉండడం లేదని మండిపడ్డారు. కావున స్పందించి రవాణాశాఖ అధికారులు మోటార్ వాహనాలకు చట్టానికి విరుద్ధంగా తిరుగుతున్న ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల బస్సులను సీజ్ చేయాలని విద్యార్థుల భద్రత కాపాడాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. రిపబ్లికన్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా నాయకులు మధు, కార్తీక్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

**పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి -లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికపుడు చూడాలి**

**ఏ ఒక్క అర్జీ కూడా బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకూడదు -జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**



**కర్నూలు, ప్రతినిధి జూన్ 23 (రిపబ్లిక్ న్యూస్)**

పిజిఆర్ఎస్ లో వచ్చిన ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ %-% పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారాల పై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని బియాండ్ ఎస్ ఎల్ ఏ వెళ్లకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు.. లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికపుడు చూడాలని ఎట్ టూ వ్యూ లో ఏ ఒక్క అర్జీ కూడా ఉండకూడదన్నారు.సిఎంఓ గ్రీవెన్స్ కు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 7, కర్నూలు ఆర్డీఓ వద్ద 4, పత్తికొండ ఆర్డీఓ వద్ద 3, కలెక్టరేట్ ఏఓ వద్ద 3, సర్వే ఏడి , విద్య శాఖ, పశుసంవర్ధక శాఖ , డిఆర్డిఏ పిడి ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ వెంకటేశ్వర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధనిక,పేద తేడా లేకుండా రాజ్యాంగం ఇచ్చిన ఓటుని ఆయుధంలా వినియోగించు కోవాల్సిన బాధ్యత మనదే.

## ఈవీఎంలు రద్దు చేయాలి-బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు హక్కు కల్పించాలి
## :-కలబండి.అంకన్న(మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు)

**పాములపాడు జూన్ 23 రిపబ్లిక్ న్యూస్:-** ఓటు హక్కు ధనిక,పేద తేడా లేకుండా రాజ్యాంగం ఇచ్చిందని, ఆ ఓటుని ఆయుధంలా వినియోగించు కోవాల్సిన బాధ్యత మనదే అని, ఈవిఎంలు రద్దుచేసి, బ్యాలెట్ పేపర్ ద్వారానే ఓటు హక్కు కల్పించాలని మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి. అంకన్న మాట్లాడుతూ ఈవీఎంలు రద్దు చేసి, బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటింగ్ నిర్వహించాలని కోరుతూ సుప్రీంకోర్టు న్యాయవాదులు, దేశవ్యాప్తంగా ఉన్న స్వచ్ఛంద సంస్థలు, కొన్ని పార్టీల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారని, అప్పుడే పూర్తి నిజమైన ప్రజాస్వామ్య ప్రభుత్వ ఎన్నిక జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఎటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా, ప్రతి ఎన్నికలలో నిర్భయంగా ధనం, బహుమతులు ప్రస్తావనకు




లొంగకుండా మన అందరి మంచి భవిష్యత్ కోసం ఓటు తప్పకుండావేయాలన్నారు. ఓడను నడిపే నావికుడు నిష్ణాతుడుగా ఉండాలని కోరుకున్నట్లే చట్ట సభలకు పంపే సభ్యులను ఎన్నుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క భారత పౌరుడు 18 ఏళ్ళు నిండాక వచ్చే ఓటు హక్కు నిజాయితీగా ఉపయోగించుకోవాలన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే లు మన గళాన్ని వినిపిస్తారు. కనుక మనం మంచి నాయకత్వ లక్షణాలున్న వారికే ఓటు వేయాలన్నారు. డబ్బులు తీసుకోకుండా ఓటు వేస్తే చట్ట సభల్లో మన గురించి వారు పోరాడే వీలుంటుందన్నారు. జర్మనీ నియంత హిట్లర్ ఒక్క ఓటుతో గెలిచి చేసిన విధ్వంసం గుర్తుంచుకోవాలన్నారు. చాలా దేశాల్లో ఇప్పటికి సమాన ఓటు హక్కు లేదన్నారు. ప్రజలు ఓటు హక్కు సరిగ్గా వేయకపోవడం వల్ల పొరుగు దేశాలు అయిన శ్రీలంక, మయన్మార్, నేపాల్, బంగ్లాదేశ్, వియాత్నంలో ప్రజాస్వామ్యం విఫలం అయిందన్నారు.

# ఉయ్యాలవాడ గ్రామం లో ఉచిత వైద్య శిబిరం

**ఓర్వకల్లు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 23)**
పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో నంద్యాల ఎంపీ డాక్టర్ శబరి నంద్యాల పార్లమెంట్ నెంబర్ గా ప్రమాణం శ్రీకారం చేసిన సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా జూన్ 24 తారీఖున ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది ఈ అవకాశాన్ని ఉయ్యాలవాడ గ్రామంలో ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడం మైనది బైరెడ్డి అభిమానులకు మరియు కూటమి అభిమానులకు టిడిపి బిజెపి జనసేన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా అమీలియా హాస్పిటల్ వారు కోరడం జరిగినది



# పెద్ద శంకరంపేట మండలంలో ప్రమాదవశాత్తు ఇంట్లో పేలిన గ్యాస్ సిలిండర్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 24 రిపబ్లిక్ న్యూస్** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం జంబికుంటలో సోమవారం పెను ప్రమాదం తప్పింది.జంబికుంట గ్రామానికి చెందిన నిరుడి మోహన్ ఇంట్లో ప్రమాదవశాత్తు సిలిండర్ పేలింది. దీంతో మంటలు చెలరేగి ఇంటి వాసాలు, దూలాలు కాలిపోయాయి. చుట్టుపక్కల ఉన్న స్థానికులు నీళ్లు చల్లి మంటలను అదుపు చేశారు. ఎవరికీ ఎటువంటి ప్రమాదం కాకపోవడంతో అక్కడ ఉన్నా స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

# గ్రామ సమస్యలు పట్టించుకోని పంచాయతీ అధికారులు...

**ఎలాంటి పనులు పూర్తిచేయకున్నా పంచాయతీ నిధులు మాయం..**
**కుంకనూరు సచివాలయంలో ఖాళీ కుర్చీకి వినతి పత్రం... తరాలు మారిన మారని డ్రైనేజీలు, తాగునీరు సమస్యలు...**







**దేవనకొండ జూన్ 23 ( రిపబ్లిక్ న్యూస్ ) :**
దేవనకొండ మండలం కుంకనూరు గ్రామంలో తరాలు మారిన రాజకీయ పార్టీలు మారిన వ్యక్తులు ఉన్నారు తప్ప అభివృద్ధి చేయాలన్న ఆలోచన ఏ ఒక్క నాయకుడిలో చోటు చేసుకోలేదు కనీసం పంచాయతీ అధికారులైన జోక్యం చేసుకొని చేయాల్సిన పనులు కూడా మరచిపోయి మండల కార్యాలయాలలో కాలయాపన చేస్తున్నారు. బీసీ కాలనీలో కాలువలు సైతం మధ్యలోనే ఆపివేశారు. వర్షాకాలం రావడంతో రోడ్ల పైన మురికి నీరు చేరి ప్రజలు నడిచే పరిస్థితి లేదని గుంతల మయంగా ఉంటుందని పేర్కొన్నారు.వీధుల్లోని తాగునీరు, డ్రైనేజీ, సిసి రోడ్ల సమస్యలు , అసంపూర్తిగా ఉన్న కాలువల సమస్యలను పరిష్కరించాలని డివైఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. ఎన్నిసార్లు అధికారులను ప్రశ్నించిన




ఎలాంటి ప్రయోజనం లేకపోవడంతో పంచాయతీ అధికారులు ఉన్న ఖాళీ కుర్చీలకు వినతి పత్రం అందించాల్సి దుస్థితి వచ్చిందని వాపోయారు కనీసం అప్పుడప్పుడైనా శానిటైజింగ్ చేస్తే దోమలు ఇళ్లలో చేరి ప్రజలు అనారోగ్యవాత పడకుండా ఉంటారని కోరుతున్నారు మురుగునీరు డ్రైనేజీ సమస్యలు గ్రామాల్లో తీవ్రంగా ఉన్నాయని తెలిపారు వెంటనే గ్రామాల్లో ఉన్నటువంటి రోడ్లు మరమ్మతులు చేపట్టాలని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి కే.శ్రీనివాసులు, డివైఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి ఎన్.చిన్న వీరేందర్ నాయుడు లు డిమాండ్ చేశారు. శ్రీనివాసులు, వీరేంద్ర మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలలో డ్రైనేజ్ సమస్య , తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని.పేర్కొన్నారు అపరిశుభ్రత వలన మలేరియా డెంగీ తదితరు సీజనల్ వ్యాధులు వస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికే చాలా గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని పేర్కొన్నారు కావున తాగునీరు డ్రైనేజీ సిసి రోడ్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు సింహాద్రి, మురళి, హనుమంతు, చిన్న, ఉరుకుందు, పెద్ద హనుమంతు, తదితరులు,నాయకులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో విద్యార్థులకు పర్యావరణం పోటీలు : జిల్లా కలెక్టర్ ప్రావిణ్య




సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 24 రిపబ్లిక్ న్యూస్
సంగారెడ్డి పట్టణ కేంద్రంలో విద్యార్థులకు పర్యావరణం పై పోటీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ప్రావిణ్య తెలిపారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ జూలై 1 నుంచి **https: //ecomitram. app/nspc** నమోదు చేసుకోవాలని చెప్పారు. సమావేశంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, ఏం చేసి కోఆర్డినేటర్ మాధవరెడ్డి పాల్గొన్నారు.

# జూదం ఆడుతున్న ఏడుగురు అరెస్ట్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి చేగుంట జూన్ 24 రిపబ్లిక్ న్యూస్**
మెదక్ జిల్లా చేగుంట మండలలోని చిట్టోజిపల్లిలో బొమ్మ బోడుసు (జూదం) ఆడుతున్నారన్న సమాచారం మేరకు సోమవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు రైడ్ చేశారు. బొమ్మ బోడుసు (జూదం) ఆడుతున్న 7 గురిని అదుపులోకి తీసుకున్నారు. ఆటలో పాల్గొన్న వారిపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి 44, 225/- రూపాయల నగదు స్వాధీనం చేసుకొని చేగుంట పోలిస్ స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి తెలిపారు.

# రాజధానిలో మరో ఆరు సంస్థలకు భూకేటాయింపులు

### మంత్రివర్గ ఉపసంఘం సమావేశం తర్వాత ప్రెస్ మీట్ లో మంత్రి నారాయణ

అమరావతి, ప్రతినిధి జూన్ 23 (రిపబ్లిక్ న్యూస్ )
గత ప్రభుత్వ నిర్వాకం,మూడు రాజధానుల దెబ్బకు అమరావతి అంటే కొన్ని సంస్థలు భయపడి వెళ్లిపోయాయన్నారు మంత్రి నారాయణ.గతంలో భూకేటాయింపులు చేసిన సంస్థలు ఇప్పుడు సరిగా స్పందించడం లేదన్నారు%ౌ%తాజాగా అమరావతిలో కొత్తగా 10 సంస్థలకు భూకేటాయింపులు చేస్తూ మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుందన్నారు%ౌ%మొత్తం నాలుగు సంస్థలకు గతంలో చేసిన కేటాయింపుల్లో మార్పులు చేయగా,కొత్తగా ఆరు సంస్థలకు సబ్ కమిటీ కేటాయింపులు చేసింది..అయితే గతంలో కేటాయించిన రెండు సంస్థలకు భూముల కేటాయింపులు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది%ౌ%సచివాలయంలో జరిగిన భూకేటాయింపుల మంత్రివర్గ ఉపసంఘం సమావేశానికి మంత్రులు నారాయణ,టీజీ భరత్ హాజరయ్యారు%ౌ%మంత్రులు పయ్యావుల కేశవ్,దుర్గేష్ లు ఆన్ లైన్ ద్వారా హాజరయ్యారు.సమావేశం ముగిసిన తర్వాత మంత్రి నారాయణ మీడియాకు వివరాలు వెల్లడించారు.రాజధాని భూకేటాయింపుల సబ్ కమిటీ 18వ సమావేశం జరిగింది%ౌ%మొత్తం 16 అంశాలకు గాను 12 అంశాలకు సబ్ కమిటీ



ఆమోదం తెలిపింది%ౌ%వీటిలో 2014-19 మధ్య కాలంలో భూములు కేటాయించిన పలు సంస్థలకు తిరిగి కేటాయింపుల్లో మార్పులు చేస్తూ సబ్ కమిటీ ఆమోదం తెలిపింది%ౌ%.సెంట్రల్ బ్యూరో ఆఫ ఇన్వెస్టిగేషన్%ౌ%సీబీఐకు రెండు ఎకరాలు అలాగే జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సంస్థకు రెండు ఎకరాలు,స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ కు ఐదు ఎకరాలు,ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ కు మూడు ఎకరాలు కేటాయింపులను కొనసాగిస్తూ ఆమోదం తెలిపినట్లు మంత్రి నారాయణ చెప్పారు%ౌ%ఈ నాలుగు సంస్థలకు గతంలో కేటాయించిన భూ కేటాయింపులను రివైజ్ చేసి ఆమోదం తెలిపాం..అలాగే 2014- 19లో కేటాయించిన రెండు సంస్థలకు భూ కేటాయింపులను రద్దు చేశాం. గెయిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, అంబికా అగర్ బత్తి సంస్థకు చేసిన కేటాయింపులు రద్దు చేస్తూ కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంది.ఈరోజు కొత్తగా మరో ఆరు సంస్థలకు భూ కేటాయింపులు చేసినట్లు మంత్రి చెప్పారు%ౌ% ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ కు రెండు ఎకరాలు,ఏపీ



గ్రామీణ బ్యాంక్ రెండు ఎకరాలు,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు 0.4 ఎకరాలు,ఇంటిలిజెన్స్ బ్యూరో (%వా×దీ%) కి 0.5 ఎకరాలు,బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్ కి 0.5 ఎకరాలు,బీజేపీ కార్యాలయానికి రెండు ఎకరాల చొప్పున కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నాం%ౌ%2014-19 మధ్య కాలంలో 130 సంస్థలకు 1270 ఎకరాలు కేటాయించగా గత ప్రభుత్వ నిర్వాకం,మూడు ముక్కలాటతో పలు సంస్థలు భయపడి వెనక్కి వెళ్లిపోయాయి%ౌ%ఆయా సంస్థలతో సంప్రదింపులు జరిపి తిరిగి కేటాయింపుల విషయంలో నిర్ణయం తీసుకుంటున్నాంఇప్పటివరకూ 64 సంస్థలకు 884 ఎకరాలు కేటాయించగా ఈరోజు మరో పది సంస్థలకు కేటాయింపులు పూర్తి చేసామన్నారు మంత్రి నారాయణభూకేటాయింపులు చేసిన సంస్థలు వీలైనంత త్వరగా నిర్మాణాలు ప్రారంభిస్తాయన్నారు%ౌ%అమరావతిలో ఇప్పటికే పదివేలకు పైగా కార్మికులు పుల్లో నిమగ్నమయ్యారన్నారు%ౌ%వర్షాలు తగ్గుముఖం పట్టేనాటికి మొత్తం 20వేల మంది కార్మికులతో పనులు శరవేగంగా కొనసాగుతాయని మంత్రి నారాయణ స్పష్టం చేసారు.

# రామచంద్రపురం డివిజన్ అభివృద్ధి గురించి చర్చించి వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 24 రిపబ్లిక్ న్యూస్** పటన్ చెరువు నియోజకవర్గం రామచంద్రపురం కార్పొరేటర్,హైదరాబాద్ లో ఉన్న జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్. వి. కర్ణన్ ని రామచంద్రపురం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రామచంద్రపురం డివిజన్ అభివృద్ధి గురించి చర్చించి.. వినతిపత్రం అందజేశారు. ఊ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ 69వ వర్ధంతి



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 23 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు శ్యామ ప్రసాద్ ముఖర్జీ 69వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆయన భారతదేశం అంతా ఒక్కటే అనే నినాదంతో ఆనాడు కాంగ్రెస్ మంత్రివర్గంలో పనిచేస్తూ కాంగ్రెస్ చేసేటువంటి పనులు నచ్చక కాశ్మీరు విడగొట్టడం కోసం నెహ్రూ ప్రయత్నం చేసినప్పుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ మంత్రి పదవికి రాజీనామా చేసి భారతదేశాన్ని విడగొట్టడం నేను ఒప్పుకోను ఒక దేశంలో రెండు మతాల విశ్లేషణ ఉండకూడదు అని పట్టు పట్టిన మహనీయుడు జన సంగ్ వ్యవస్థాపకుడు. ఆయనకు ఈరోజు ఘనమైన నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ సభ్యులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధిచెక్కులను బాధితులకు అందజేసిన శ్రీరాం ధనుంజయ్ (చిన్నబాబు).



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 23 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణానికి చెందిన కూర్మాల రాధాకృష్ణ అదేవిధంగా జిడుగు లక్ష్మీపతి లు ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని చికిత్స అనంతరం డిచ్చార్జ్ అయిన తర్వాత బిల్లులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సిఫార్సు లెటర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి అప్లై చేయగా ఈరోజు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను కూర్మాల రాధాకృష్ణ 46,150/- అదేవిధంగా జిడుగు లక్ష్మీపతి 30,000/- వేల రూపాయల చెక్కులను ఈరోజు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో వారి సోదరులు శ్రీరాం ధనుంజయ్ చిన్నబాబు చేతుల మీదుగా బాధితుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో గింజుపల్లి రమేష్, మేక వెంకటేశ్వర్లు, ఏలూరి గోపాలరావు, తాళ్లూరి వెంకటేశ్వర్లు, మారెపల్లి భాషా, సయ్యద్ అన్వర్, తూమాటి కృష్ణ, ముత్యాల శేషగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల ఆలయం కమిటీ సమీక్ష సమావేశంలో
## పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య).



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 23 (రిపబ్లిక్ న్యూస్)**



విజయవాడలో ప్రసిద్ధిగాంచిన ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గ అమ్మవారి ఆలయం అభివృద్ధి, భక్తుల సౌకర్యాలపై దృష్టి సారిస్తూ దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆలయ అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశంలో ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని)తో కలిసి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు, పునర్నిర్మాణ పనులు, భక్తులకు మరింత మెరుగైన వసతుల కల్పన వంటి అంశాలపై చర్చ జరిగింది. ఈ కమిటీ సమావేశంలో ఆలయ అధికారులు, దేవస్థానం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు, నిరుద్యోగులు పక్షాన నిలుస్తూ ఎన్టీఆర్ జిల్లా వైసీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో ధర్నా చౌక్ లో యువత పోరు కార్యక్రమం

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 23 (రిపబ్లిక్ న్యూస్)**




మద్దతు తెలిపిన ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్, మాజీ ఎమ్మెల్యేలు వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, మొండితోక జగన్ మోహన్ రావు, జగ్గయ్యపేట ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరావు.
ఈ సందర్భంగా నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహనరావు మాట్లాడుతూజగన్ ప్రజలలోకి వస్తె జనాదరణ పెరుగుతుందని ప్రభుత్వం కుట్రలు పన్నుతుంది ప్రజలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదిఆ వైఫల్యం జగన్ పై వేయటం తగదు. చేతకాకపోతే నిజాన్ని నిర్భయంగా ఒప్పుకోండి.సంపద సృష్టి పార్టీ నాయకులకే కానీ ప్రజలకు కాదు అని ఆయన పేర్కొన్నారు.

## జగ్గయ్యపేట నియోజకవర్గంలో దేవాలయాలను అభివృద్ధి చేయాలని దేవాదాయ శాఖ మంత్రి కి లేఖను అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 23 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని ప్రసిద్ధ దేవాలయాలను అభివృద్ధి పనులు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వ టెంపుల్ టూరిజం కేంద్ర ప్రభుత్వ ప్రసాదం స్కీముల ద్వారా జగ్గయ్యపేట నియోజకవర్గంలో తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం పెనుగంచిప్రోలు, వెంకటేశ్వర స్వామి దేవస్థానం తిరుమలగిరి, కోటిలింగ హరిహర మహా క్షేత్రం ముక్త్యేశ్వరపురం, యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వేదాద్రి ఈ నాలుగు దేవాలయాలను అభివృద్ధి చేయవలసిందిగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని విజయవాడలో ఎంపీ కేశినేని శివనాద్ చిన్ని తో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మంత్రి కి లేఖను అందజేశారు.

## సత్య సాయి బాబా ప్రేమ ప్రవాహిని రథయాత్రలో పూజలు చేసిన మున్సిపల్ చైర్ పర్సన్





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 23 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణం మున్సిపల్ కార్యాలయము నందు మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి దంపతులు, భగవాన్ సత్య సాయి సేవా సమితి కమిటీ సభ్యులు భక్తులతో కలిసి మున్సిపల్ కార్యాలయం నందు మండవ కృష్ణకుమారి దంపతులు సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథయాత్రకు కొబ్బరికాయలు కొట్టి స్వామివారి పాదాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ భగవాన్ సత్యసాయి బాబా వారి 100వ జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా సత్యసాయి బాబా వారి మానవసేవే మాధవసేవ, జనసేవే జనార్ధనుడిని సేవ, లోక సేవ లోకేశ్వరుడు కి సేవ ఈ సేవ దివ్య సందేశాన్ని ప్రజలందరికీ, అందించాలనే సత్సంకల్పంతో సత్యసాయి ప్రేమ ప్రవాహిని పేరుతో 5 దివ్యరథాలు భారతదేశ యాత్రకు బయలు దేరినాయని తెలియజేశారు. అందులో భాగంగా ప్రేమ ప్రవాహిని దివ్య రథానికి ఈరోజు పూజా కార్యక్రమాలు నిర్వహించడం నిజంగా చాలా సంతోషాన్ని కలిగించిందని ఆ భగవాన్ సత్యసాయి స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. అనంతరం స్వామివారి రథయాత్రతో పాటు శివాలయం వరకు సత్య సాయి బాబా వారి నామస్మరణతో కోలాటాలు చేస్తూ ఆహ్లాదకరమైన వాతావరణం మధ్య పాదయాత్ర నిర్వహించారు.

# జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక భేష్

- ప్రణాళిక నవీకరణలో అధికార యంత్రాంగం కృషి ప్రశంసనీయం
- విపత్తు నిర్వహణ సవరణ చట్టం-2025పై అవగాహన ముఖ్యం
- చట్టంలో కొత్తగా పట్టణ విపత్తు నిర్వహణ అథారిటీ
- ముందస్తు హెచ్చరికల వ్యవస్థలో మైలురాయిగా సచేత్ యాప్
- విస్తృత ప్రజా భాగస్వామ్యంతోనే సమర్థ విపత్తు నిర్వహణ
- ప్రత్యేక సమావేశంలో ఎన్‌డీఎంఏ అధికారుల బృందం





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 23 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్‌టీఆర్ జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక అన్ని విధాలా బాగుందని. ప్రణాళిక నవీకరణలో అధికార యంత్రాంగం కృషి ప్రశంసనీయమని జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎన్‌డీఎంఏ) సీనియర్ అధికారుల బృంద సభ్యులు పేర్కొన్నారు. ఎన్‌డీఎంఏ జాయింట్ అడ్వైజర్ ఎన్.ప్రకాష్, అండర్ సెక్రటరీ అభిషేక్ బిశ్వాస్, సీనియర్ కన్సల్టెంట్ అభినవ్ వాలియాలు సోమవారం జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్‌లో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని జిల్లా విపత్తు నిర్వహణ ప్రణాళిక నవీకరణ, డిజాస్టర్ ఎమర్జన్సీ ఆపరేషన్ సెంటర్ కార్యకలాపాలు, విపత్తు ముప్పు తగ్గింపుతో పాటు భవిష్యత్తు విపత్తులను ఎదుర్కొనే వ్యవస్థ పటిష్టత తదితర అంశాలపై సమీక్షించి, సమన్వయ శాఖల అధికారులతో చర్చించారు. మాక్ డ్రిల్స్ నిర్వహణ, సామర్థ్య నిర్మాణంపై అధికారులకు శిక్షణ, సమన్వయం వంటి అంశాల్లో జిల్లాలో చర్యలు బాగున్నాయని, బుడమేరు వరదల సమయంలో బాధితులకుచేయూతనివ్వడం, పునర్నిర్మాణ చర్యల్లో అధికార యంత్రాంగం చూపిన చొరవను కూడా బృందం సభ్యులు ప్రశంసించారు. ఎలాంటి విపత్తునైనా ఎదుర్కొనే సరైన సన్నద్ధత విషయంలో ప్రతి శాఖ తమదైన ప్రత్యేక విపత్తు నిర్వహణ ప్రణాళికలను రూపొందించుకోవడం కీలకమన్నారు. విపత్తు నిర్వహణ (సవరణ) చట్టం - 2025పై అధికారులకు అవగాహన ఉండటం ముఖ్యమని, సెక్షన్ 41 ఏ (1) ప్రకారం కొత్తగా పట్టణ విపత్తు నిర్వహణ అథారిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరము ఉందన్నారు. గౌరవ ప్రధానమంత్రి దార్శనికతకు అనుగుణంగా ప్రస్తుతమున్న టెలీ కమ్యూనికేషన్ టవర్లను ప్రజలను అప్రమత్తం చేసే వ్యవస్థ వంటి బహుళ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాల్సిన అవసరముందన్నారు. ప్రకృతి వైపరీత్యాలపై రియల్‌టైమ్ హెచ్చరికల వ్యవస్థలో సచేత్ (%బూజుజుబు%) కీలక మైలురాయని, ఈ యాప్‌పై అధికారులతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. విపత్తు నిర్వహణ ప్రణాళికలో ఏఐ, డ్రోన్ టెక్నాలజీ వంటి సాంకేతికతలను పొందుపరచడంపై ప్రత్యేక దష్టిపెట్టాలన్నారు. విస్తృత ప్రజా భాగస్వామ్యంతోనే విపత్తు నిర్వహణ మంచి ఫలితాలు ఇస్తుందని, ఆపద మిత్ర, ఇతర వాలంటీర్ సేవలకు ముఖ్యంగా యువతను ప్రోత్సహించాలని ఎన్‌డీఎంఏ అధికారుల బృంద సభ్యులు పేర్కొన్నారు.
కలెక్టర్ డా.జి.లక్ష్మీశ మాట్లాడుతూ బుడమేరు వరదల సమయంలో గౌరవ ముఖ్యమంత్రి కలెక్టరేట్‌లోనే బస చేశారని. బాధితులకు సహాయ మందించడంలో వినూత్న విధానాలను అనుసరించామని, వ్యవసాయ డ్రోన్లను ఆహారం పంపిణీకి ఉపయోగించామన్నారు. పారిశుద్ధ్య కార్యకలాపాల్లోనూ డ్రోన్లను ఉపయోగించినట్లు వివరించారు. బాధిత ప్రజల నుంచి సంతృప్తికర ఫీడ్ బ్యాక్ లభించిందన్నారు. సమన్వయ శాఖల భాగస్వామ్యంతో జిల్లాకు పటిష్ట విపత్తు నిర్వహణ ప్రణాళిక రూపొందించామని, దీన్ని ఎన్‌డీఎంఏ మార్గదర్శకాలకు అనుగుణంగా, గత అనుభవాల ఆధారంగా ఎప్పటికప్పుడు ఆధునికీకరించడం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం పాల్గొని. విపత్తు నిర్వహణకు సంబంధించి నగరపాలక సంస్థ పరిధిలో తీసుకున్న చర్యలను వివరించారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, కేఆర్‌ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.పోసిబాబు, జిల్లా అగ్నిమాపక అధికారి ఏవీ శంకరరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీపీవో పి.లావణ్య కుమారి, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీఏవో డీఎంఫ్ విజయకుమారి, పశు సంవర్థక అధికారి డా. ఎం.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల గోదాము పటిష్టత, భద్రతపై ప్రత్యేక దృష్టిపెట్టండి

### - రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 23 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్నికల గోదాము భద్రత, పటిష్టతపై ప్రత్యేక దృష్టిపెట్టి, గోదాము నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ అన్నారు. ఎన్నికల గోదాము సాధారణ తనిఖీలో భాగంగా సోమవారం విజయవాడ రూరల్ గొల్లపూడి వ్యవసాయ మార్కెట్‌యార్డు లోని ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరిచే గోదామును రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్. రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈవీఎం, వీవీప్యాట్ల భద్రతా ఏర్పాట్లను నిశితంగా పరిశీలించారు. సీ.సీ. కెమెరాల పనితీరు, అగ్నిమాపక పరికరాల ఏర్పాటును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో వివేక్ యాదవ్ సంతకం చేశారు. ఈ సందర్భంగా వివేక్ యాదవ్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న అన్ని జిల్లాల ఎన్నికల గోదాములను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సీ.సీ.కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలని వివేక్ యాదవ్ ఆదేశించారు. పరిశీలన ప్రక్రియలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, వై.రామయ్య (టీడీపీ), తరుణ్ కాకాని (బీజేపీ), కె.పరమేశ్వరరావు (ఏఏపీ), ఎ.నాగేంద్రప్రసాద్ (కాంగ్రెస్), కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ డిప్యూటీ తహసిల్దార్ గోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో నాణ్యతకు ప్రాధాన్యమివ్వండి..

### - అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలకు పరిష్కారం చూపండి..
### - అర్జీల పరిష్కారంలో అలసత్వాన్ని సహించను.. - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 23 (రిపబ్లిక్ న్యూస్)**
అర్జీల పరిష్కారంలో నాణ్యతకు, సంతృప్తి స్థాయికి ప్రాధాన్యమివ్వాలని, అలసత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోనని పునరావృతం కాకుండా అర్జీలకు పరిష్కారం చూపాలని కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కార మార్గం లభిస్తుందని ఎంతో ఆశతో గ్రీవెన్స్ సెల్‌ను ఆశ్రయిస్తున్నారన్నారు. వారి నమ్మకానికి మరింత బలం చేకూర్చే విధంగా నాణ్యతా ప్రమాణాలతో పునరావృతం కాకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్దేశించిన సమయానికి సమస్యలకు పరిష్కారం చూపాల్సిందేనని ఈ విషయంలో ఏ మాత్రం అలసత్వం వహించినా సహించబోనని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. మానవతా దృక్పథంతో సానుకూలతతో సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టాలన్నారు. స్వీకరించిన అర్జీలకు సంబంధించి కింది స్థాయి అధికారులు సిబ్బంది నుండి స్పష్టమైన సమాచారం తీసుకుని సమస్యలను పరిష్కరించి అర్జీదారులను సంతృప్తి పరచడమే లక్ష్యంగా అధికారులు పనిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నేరవేర్చాలన్నారు. ఇకపై అర్జీల పరిష్కారంపై తాను ప్రతి రోజు సమీక్ష నిర్వహిస్తానని అర్జీల పరిష్కారంలో సరైన కారణం లేకుండా జాప్యం జరిగినా, నాణ్యత లేకున్నా చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

**189 అర్జీల స్వీకరణ:**
రెవెన్యూ శాఖకు సంబంధించి 93, పోలీస్ శాఖకు 22, విద్య 12, ఎంఏయూడీ 10, అటవీ 5, పంచాయతీరాజ్ 5, సర్వే 5, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ 4, ఏపిఎస్‌డబ్ల్యుఆర్‌ఇఐఎస్ 3, హౌసింగ్ 3, గ్రామీణ నీటి సరఫరా 3, వ్యవసాయం 2, సహకార శాఖ 2, విభిన్న ప్రతిభావంతులు 2, డీఆర్‌డీఏ పీడీ 2, ఉపాధి హామీ 2, హెల్త్ 2, విద్యుత్, పౌరసరఫరాలు, కళాశాల విద్య, డ్వామా, మత్స్య, జలవనరులు, కేడీసీసీ సీఈవో, కార్మిక శాఖ, బ్యాంకు, గనులు, ఆర్ అండ్ బీ, సాంకేతిక విద్యకు సంబంధించిన ఒక్కో అర్జీతో కలిపి మొత్తం 189 అర్జీలను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు.
అర్జీల స్వీకరణలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ మహేశ్వరరావు, వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై అనుచిత పోస్టులు

**సోషల్ మీడియాలో పవన్ కళ్యాణ్ పై అనుచితమైన వ్యాఖ్యలు చేస్తూ పోస్టులు పెడుతున్న వారిని శిక్షించాలి : తంబళ్లపల్లి రమాదేవి.**

**రమాదేవి ఆదేశానుసారం పోలీసులకు ఫిర్యాదు చేసిన నందిగామ నియోజకవర్గ జనసేన నాయకులు**

**నందిగామ ప్రతినిధి, జూన్ 23 (రిపబ్లిక్ న్యూస్)** కూటమి ప్రభుత్వం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖపట్నం సముద్ర తీరంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా వేడుకలకు గౌరవనీయులు దేశ ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత, ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తదితర కూటమి నేతలు పాల్గొన్నారు. అయితే కొందరు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని టార్గెట్ చేస్తూ సోషల్ మీడియా ఖాతాలలో



వైజాగ్‌లో యోగా చేస్తూ రిలాక్స్ అవుతున్న డిషిఎం అంటూ పవన్ కళ్యాణ్ స్థానంలో కుక్కని పెట్టి మార్ఫింగ్ చేసి అనుచితంగా, అవమానకరంగా సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన @randomforestvsp అనే X ఖాతాపై నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి ఆదేశాల మేరకు నందిగామ పోలీస్ స్టేషన్ లో జనసేన పార్టీ నాయకులు సీఐ వై వి యల్ నాయుడు ని కలిసి పిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చందర్లపాడు మండల అధ్యక్షులు వడేల్లి సుధాకర్, జనసేన నాయకులు ఎర్రబడి సురేష్, కొమ్మవరపు స్వామి, లీగల్ సెల్ అడ్వకేట్ తాడేపల్లి కాంతారావు, మొగిలిచర్ల లక్ష్మి కాంత్, చలమల పురుషోత్తం, షైక్ సైదా, కొట్టె బద్రి, కొమ్మినేడి సత్యనారాయణ, ఐలపోగు నాగేంద్ర, మందా శ్యామ్ బాబు, కటరపు జయరాజు, జనసైనికులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఏపీయూడబ్ల్యూజే దౌర్జన్యాలను అరికట్టండి..

**విజయవాడ ప్రెస్‌క్లబ్‌ను అందరిదిగా మార్చేందుకు సహకరించండి**

**ప్రెస్‌క్లబ్ పేరు చెప్పి నిధులు దారిమళ్లిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి..**

**ప్రెస్‌క్లబ్‌లో జరుగుతున్న వ్యవహారాలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టండి..**

**విజయవాడ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందించిన జేసీ నేతలు ..**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 23 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ ప్రెస్ క్లబ్ మాదే అంటూ ప్రెస్ క్లబ్ లోకి వచ్చే వేరే సంఘం జర్నలిస్టులను ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఇబ్బంది పెడుతున్న దృష్ట్యా ప్రెస్ క్లబ్ సాధన సమితి నాయకులు విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, విజయవాడ డిసిపి ఉదయ రాణి లకు పిర్యాదు చేశారు. విజయవాడ జర్నలిస్టుల సంక్షేమం కోసం అలనాటి సీనియర్ జర్నలిస్టు పెద్దల నేతృత్వంలో జులై 1971లో అప్పుటి ముఖ్యమంత్రి దివంగత కాసు బ్రహ్మానంద రెడ్డి "ప్రెస్ క్లబ్, విజయవాడ" కు శంకుస్థాపన చేశారని, అయితే "ప్రెస్ క్లబ్" మాదే అంటున్న "ఏపీయూడబ్ల్యూజే" హైదరాబాద్ లో ఏప్రియల్ 1975లో రిజిస్ట్రేషన్ అయినట్టుగా డాక్యుమెంట్స్ కనబడుతున్నాయనీ సిపి దృష్టికి తీసుకెళ్లారు. 1971లో శంకుస్థాపన జరిగిన ప్రెస్ క్లబ్ 1975లో రిజిస్టర్ అయిన ఏపీయూడబ్ల్యూజే కు ఎలా చెందుతుంది, అదేవిధంగా అలనాటి, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1995లో ప్రెస్ క్లబ్ పేరు తోనే మొదటి అంతస్తును ప్రారంభించి ఉన్నారనీ, ప్రస్తుతం ప్రెస్ క్లబ్ లో ఉన్న 1971 శిలాఫలకంలో కానీ 1995 శిలాఫలములో కానీ ఎక్కడ కూడా ఏపీయూడబ్ల్యూజే అనుబంధమని ప్రస్తావన రాలేదన్నారు. ఇక ఏపీయూడబ్ల్యూజే చెబుతున్న ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ బేలా 264 / 2018 లో ప్రెస్ క్లబ్ తమ అనుబంధం అంటూ రిజిస్ట్రేషన్ చేసుకున్నారనీ 1971లో శంకుస్థాపన జరిగిన ప్రెస్ క్లబ్ 2018 లో కొంతమంది కలిసి చేసుకున్న రిజిస్ట్రేషన్ ఎలా న్యాయ సమ్మతం అని సాధన సమితి నేతలు కమిషనర్ కు తెలిపారు. ఈ విషయంలో గత రెండు సంవత్సరాల క్రితమే అప్పటి సబ్ కలెక్టర్ నివేదికను కలెక్టర్ కి ఇచ్చి ఉన్నారన్నారు. అయినా ఏపీయూడబ్ల్యూజే నాయకులు కూడా మీ దృష్టికి తీసుకువచ్చారు. కాబట్టి మీరు కూడా దయచేసి నిజానిజాలు నిగ్గు తేల్చవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రెస్ క్లబ్ ను తమ అదుపులో ఉంచుకున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు విజయవాడ జర్నలిస్టుల సంక్షేమాన్ని మరచి ప్రెస్ క్లబ్ డబ్బును దారి మళ్లించటమే కాక రాష్ట్ర ప్రభుత్వ వివిధ సంస్థలకు భారీగా బకాయి పడ్డారన్నారు. అందులో భాగంగా ఇప్పటికే ఇరిగేషన్ శాఖ వారు కోటి 82 లక్షలకు పైగా కట్టాలని డిమాండ్ నోటీసిస్తూ ప్రెస్ క్లబ్ ను ఖాళీ చేయవలసిందిగా ఇరిగేషన్ శాఖ నోటీస్ ఇచ్చిందన్నారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ నిర్వాహకులుగా ఉన్న వారు వాటర్ టాక్స్ కట్టకపోతే మున్సిపల్ వారు డిస్ కనెక్ట్ చేశారని, అయితే దానిని అనధికారికంగా ఏపీయూడబ్ల్యూజే నేతలు తిరిగి నీటి చౌర్యానికి పాల్పడ్డారని నాలుగు లక్షల 50 వేలు పెనాల్టీని విధిస్తూ మున్సిపల్ వారు నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా "ప్రెస్ క్లబ్ సొంత బిల్డింగ్" కి మాత్రమే ప్రాపర్టీ టాక్స్ మినహాయింపు జీవో వర్తిస్తుండగా వారు యూనియన్ పేరు మీద జర్నలిస్టుల సంక్షేమం మరిచి ప్రెస్ క్లబ్ ఆదాయాన్ని వాడుతున్నారని ప్రెస్ క్లబ్ ఆదాయం దుర్వినియోగం అవుతుందనీ వారు కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి వారీ ఆడిటే పెద్ద ఉదాహరణ గా పేర్కొన్నారు. ప్రెస్ క్లబ్ కు 2018 రిజిస్ట్రేషన్ తప్ప దానికి కనీసం బ్యాంక్ ఎకౌంట్ కూడా లేకుండా ప్రెస్ క్లబ్ ఆదాయాన్ని యూనియన్ ఆదాయంగా చూపెట్టుకుంటున్నారన్నారు. ప్రభుత్వ నిధులకు, దాతల ఫండ్స్ కి "ప్రెస్ క్లబ్" అంటూ. జర్నలిస్టుల సంక్షేమం వచ్చే వరకు ఇది యూనియన్ సంబంధించినదని వారు చేస్తున్న వాదనపై విచారణ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ లోకి వారి ఇష్టం లేకపోతే జర్నలిస్టులు వస్తే వారిని దుర్భాషలాటమే కాక బయటకు నెట్టి వేసిన సంఘటనలు ఈ మధ్య జరిగాయనీ వారు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వీటి మీద కూడా విచారణ చేయవలసిందిగా కోరారు. విజయవాడలో దాదాపు 1500 పైగా అక్రిడేటెడ్ జర్నలిస్టులు, మరో 500కు పైగా అక్రిడేట్ లు లేకుండా కూడా వివిధ కేడర్లలో జర్నలిస్టులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. అయితే ఇప్పుడు ఉన్న ప్రెస్ క్లబ్ కార్యవర్గం కేవలం 122 మందే సభ్యులను, అది కూడా యూనియన్ సభ్యులనే ప్రెస్ క్లబ్ సభ్యులుగా చూపించి కమిటీ ప్రకటించు కున్నారు. ఆ 122 మందిలో వర్కింగ్ జర్నలిస్టులు అతి తక్కువగా ఉన్నారనీ,. గుంటూరు, కర్నూల్ వారిని కూడా విజయవాడ ప్రెస్ క్లబ్ లో సభ్యులుగా చూపెట్టారనీ వారు తెలిపారు. అనేక ప్రముఖ పత్రికలకు, ఛానల్ కు, నిజంగా నడుస్తున్న ప్రాంతీయ పత్రికల మీడియా ప్రతినిధులకు మెంబర్ షిప్ లేదనీ,. వారి మెంబర్షిప్ లిస్ట్ మీద కూడా ఎంక్వయిరీ చేసి వర్కింగ్ జర్నలిస్టులో నిర్ధాయించవలసిందిగా కోరారు. దాని పైన మేము అధికారుల దృష్టికి గత మూడు సంవత్సరాల నుంచి తీసుకు వెళ్తూన్నా మని. అందులో భాగంగా గౌరవ సబ్ కలెక్టర్ ఏపీయూడబ్ల్యూజే నాయకుల వద్ద ఏ రకమైన ఆధారాలు లేవు. ఇది అందరూ ప్రెస్ క్లబ్ గా మార్చడం కోసం తగు సూచనలు కలెక్టర్ కి చేసి ఉన్నారన్నారు. కలెక్టర్ గారు గత నెలలో విచారణకు పిలిస్తే ఏపీయూడబ్ల్యూజే నాయకులు హాజరు కాలేదనీ, తిరిగి ఈ నెలలోనే వాయిదా ఉన్నదనీ. ప్రెస్ క్లబ్ ను విజయవాడలో ఉన్న అక్రిడేటెడ్ జర్నలిస్టులందరికి ఉపయుక్తమయ్యే విధంగా, ఏపీయూడబ్ల్యూజే ఆక్రమణ చెర లో ఉన్న "విజయవాడ ప్రెస్ క్లబ్ విజయవాడ జర్నలిస్టులందరి ప్రెస్ క్లబ్ గా నిలబడే విధంగా" మీరు విచారణ చేసి తగు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని ప్రెస్ క్లబ్ అందరిది సాధన సమితి నాయకులు సిపిని కోరారు. సీపీని కలిసిన వారిలో విజయవాడ ప్రెస్ క్లబ్ అందరిదీ సాధన సమితి నాయకులు వీర్ల శ్రీరాం యాదవ్, మహాటివి గాంధీ, కె. ప్రసాద్ బాబు, ఎవివి శ్రీనివాసరావు, కె. నమ్మయ్య, చందన మధు, కాకుమాను వెంకట వేణు, మరీదు ప్రసాద్ బాబు, యామినేని వెంకటరమణ, అంతరాత్మ శ్రీనివాసరావు, తాళ్లూరి అనిల్, ఎన్ ఎస్ ఆర్, పసుపులేటి చైతన్య, ప్రశాంత్, మల్లిఖార్జునరావు, తాడికొండ బాలాజీ, దుర్గం ప్రతాప్, దార్ల ఉదయ్ కుమార్, సాయి, నరసింహారెడ్డి, నాగవరుణ్, బంగార్రాజా, చరణ్, వాసు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి 107 మందికి చెక్కులను పంపిణీ చేసిన బాన్సువాడ ఎమ్మెల్యే,ఆగ్రోస్ చైర్మన్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి బాన్సువాడ జూన్ 24 రిపబ్లిక్ న్యూస్**
బాన్సువాడ నియోజకవర్గం
బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసంలో బాన్సువాడ నియోజక వర్గంలోని 107 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ,లబ్ధిదారులకు రూ 35,41,00,0 ల చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి
రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు
పాల్గొన్న బాన్సువాడ నియోజక వర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు,లబ్ధిదారులు.
మండలాల వారిగా ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారుల వివరాలు.

బాన్సువాడ గ్రామీణ మండలం 21 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ 5,35,000/-
బాన్సువాడ మున్సిపాలిటీ 8 లబ్ధిదారునికి సీఎంఆర్ఎఫ్ రూ 2,57,500/-
బిర్కూర్ మండలం 11 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ 4,41,000/-
నసురుల్లబాద్ మండలం 06 మంది లబ్ధిదారులకు రూ 1,88,000/-
కోటగిరి మండలం 08 మంది లబ్ధిదారులకు రూ 3,64,000/-
పోతంగల్ మండలం 14 మంది లబ్ధిదారులకు రూ 4,85,500/-
రుద్రూర్ మండలం 07 మంది లబ్ధిదారులకు రూ 2,57,000/-
వర్ని మండలం 16 మంది లబ్ధిదారులకు రూ 4,87,000/-
చందూర్ మండలం 10 మంది లబ్ధిదారులకు రూ 3,35,500/-
మోస్రా మండలం 06 మంది లబ్ధిదారులకు రూ 1,90,500/-
మొత్తం నియోజక వర్గం లో 107 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ 35,41,000/-



## గుమ్మడిదల టోల్ ప్లాజా సమస్యలను వెంటనే తీర్చండి -ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 24 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల టోల్ ప్లాజా తొలగించాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ మాధవికి ఎమ్మెల్సీ అంజిరెడ్డి వినతిపత్రం అందజేశారు. స్థానిక వాహనదారులకు కనీసం పాస్ సౌకర్యం కల్పించకుండా టోల్ వసూలు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం గుమ్మడిదల మున్సిపల్ కావడంతో ప్రజలకు రాకపోకలకు క్రమక్రమంగా పెరిగాయి. అందువల్ల స్థానికులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి ఉన్నారు.

## అభివృద్ధి పథంలో మునగచర్ల గ్రామపంచాయతీ

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 23 (రిపబ్లిక్ న్యూస్)**



నందిగామ మండలం మునగచెర్ల గ్రామంలో ప్రజలకు సౌకర్యార్థం పంచాయతీ నిధులతో 50 వేల రూపాయల విలువగల కంప్యూటర్స్ ఏర్పాటు చేయడం జరిగింది.మునగచెర్ల గ్రామ ప్రజలు ఇబ్బందులు గుర్తించి శాసన సభ్యురాలు అయినటువంటి తంగిరాల సౌమ్య కి సమస్యలను వివరించి ఎమ్మెల్యే ఆదేశాలు ప్రకారం సచివాలయ ఉద్యోగస్తులకు అవసరమైన కంప్యూటర్లు,ప్రింటర్,సిపి.యు, ఏర్పాటు చేయడం జరిగింది. మునగచెర్ల గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులతో నందిగామ మండల అభివృద్ధి అధికారి కలిసి ప్రారంభించిన నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వీరస్వామిన్. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంగులూరి నరసింహయ్య, సీనియర్ నాయకుడు గ్రామ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి నాగేశ్వరరావు, పంగూలూరి వెంకట్రావు, సంద్ర ప్రసాదు, నలజాల నాగేశ్వరరావు, దిగుమతి చిట్టెమ్మ సచివాలయ సిబ్బంది గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీరాంపురం ఎం.పీ.యు.పి స్కూల్లో ప్రధాన ఉపాధ్యాయు లకు చిరుసత్కారం



**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 23, (రిపబ్లిక్ న్యూస్)** కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం శ్రీరాంపురం ఎం.పీయు.పి స్కూల్లో ప్రధాన ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన. రామకృష్ణను. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా. జనసేన యువ. బిఎస్ఎన్ఎల్. టి ఏ సి నంబర్. పిర్ల శివాజీ మర్యాదపూర్వకం కలిసి. సాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలకు ఎప్పుడు జనసేన అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన యూత్ సభ్యులు. తదితరులు పాల్గొన్నారు

## సుపరిపాలన కార్యక్రమంలో పాల్గొన్న శ్రీరాం తాతయ్య, నెట్టెం రఘురాం

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 23 (రిపబ్లిక్ న్యూస్)**
కూటమీ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అమరావతి వెలగపూడి లోని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), APSOPCA చైర్మన్ శావల దేవదత్ పాల్గొన్నారు.




## గిరిజన బాలికల గురుకుల పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి బాన్సువాడ జూన్ 24 రిపబ్లిక్ న్యూస్**
బాన్సువాడ నియోజకవర్గం నసారుల్లాబాద్ మండలం దుర్కి గ్రామ శివారులో గల గిరిజన బాలికల గురుకుల పాఠశాల ను ఆకస్మిక తనిఖీ చేసి మౌలిక వసతుల ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు విద్యార్థినిలతో మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం విద్యాబోధన పలు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు .రెండు రోజుల క్రితం రాత్రి విధి నిర్వహణలో పాఠశాల ఆవరణ లో మృతి చెందిన ఉపాధ్యాయురాలు శ్రీమతి మామిడి స్వప్న మృతికి సంతాపంగా రెండు నిముషాలు మౌనం పాటించారు.ప్రజాప్రతినిధులు నాయకులు పోచారం వెంట ఉన్నారు.



## విత్తనాలుknm- 1638 సీడ్ ఏ పద్ధతిలోఎట్లా వాడాలి ఏ పద్ధతిలో సాగు ను తెలియజేసిన అగ్రికల్చర్ ఏ డి ఏ

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
**జూన్ 24 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండలం కృష్ణాపూర్ విలేజ్ లో వరి విత్తనాలుknm- 1638 సీడ్ గురించి ఈరోజు అగ్రికల్చర్ ఏ డి ఏ నూతన కుమార్ వరిపంటలగురించిమందులు ఎట్లా వాడాలి ఏ పద్ధతిలో సాగు చేయాలో తెలిపినారు కల్లేరు మండలం తాజా మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి మాట్లాడుతూ కల్హేర్ మండలంలో మూడు క్లస్టర్ కలహేరు మార్డి,కృష్ణాపూర్ రైతులకు అవగాహన కల్పిస్తూ రైతులునష్టపోకుండా వాళ్ళ పంటలను కాపాడాలని కోరిన మాజీజెడ్పిటిసి ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో వెంకటేశం,ఏఈవోలు,కృష్ణవేణి ,మధు ,కృష్ణాపూర్ రైతులు బాలరాజ్ ,దుర్గయ్య తదితరులు ఉన్నారు




## పాఠశాలల్లో మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాలి

### జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 24 రిపబ్లిక్ న్యూస్**
సంగారెడ్డి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, కేజీబీవీ పాఠశాలల్లో ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు సోమవారం ఆదేశించారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనం తినేముందు చేతులు శుభ్రంగా కడుక్కునే విధంగా తగు సూచనలు చేయాలని పేర్కొన్నారు. భోజనానికి నాణ్యమైన వంట సరుకులు వాడాలని సూచించారు.



### జూన్ 28 వ తేదీ ది గెలివిస్ విద్యాలయ పాఠశాల లో

# నంద్యాల జిల్లా స్థాయి చెస్ పోటీలు

**- 15 సంవత్సరంలోపు బాల బాలికలకు ప్రత్యేక విభాగాలలోలి**

**-రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక**

**నంద్యాల జూన్ 23( రిపబ్లిక్ న్యూస్) :**
ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే జిల్లా జట్ల ఎంపిక కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 28 వ తేదీ శనివారం ఉదయం 9 గంటల కు ది గెలివిస్ విద్యాలయ పాఠశాల లో నంద్యాల జిల్లా స్థాయి 15 సంవత్సరముల లోపు బాల బాలికలకు వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్.రవికృష్ణ,కార్యదర్శి రామసుబ్బారెడ్డి, టోర్నమెంట్ డైరెక్టర్ , గెలివి వెంకటేశ్వర విద్యాలయ కరస్పాండెంట్ గెలివి వశిష్ట ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 27 వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్ లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలని,నంద్యాల జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు జూలై నెల 12, 13 వ తేదీల్లో వైజాగ్ లో జరగబోవు రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలలో పాల్గొంటారని తెలిపారు.
ఇతర వివరాలకు నెంబర్ 9010451585 సంప్రదించవలెనని తెలిపారు

### బనగానపల్లెలో మొహార్రం పండుగకు రూ. 10 లక్షలు

## నిధులు కేటాయించిన కూటమి ప్రభుత్వం




**బనగానపల్లె జూన్ 23 రిపబ్లిక్ న్యూస్** బనగానపల్లె పట్టణంలో మొహార్రంను నిర్వహించుకునేందుకు కూటమి ప్రభుత్వం రూ.10 లక్షలు కేటాయించడం పట్ల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారుఇస్లాం సాంప్రదాయం ప్రకారం ముస్లిం సోదరుల నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలోని ఆస్థానంలో ఎంతో భక్తి, శ్రద్ధలతో మొహార్రంను నిర్వహించుకునేందుకు వీలుగా ఈ నిధులు కేటాయించడం జరిగిందని మంత్రి వెల్లడించారు.స్థానికంగా తమ అభ్యర్ధన మేరకు జిల్లా మైనార్టీ శాఖ నుంచి రూ. 10 లక్షలు కేటాయించినందుకు స్థానిక ముస్లిం మైనార్టీ సోదరుల తరపున ప్రభుత్వానికి మంత్రి ఎన్ ఎండీ ఫారుక్ కి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు

## భారీ వర్షం ఇంటి పై పడ్డ చెట్టు




**బనగానపల్లె జూన్ 23 రిపబ్లిక్ న్యూస్** బనగానపల్లెలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కారణంగా పట్టణంలోని లేబర్ ఆఫీస్ ఎదుట ఇంటిపై చెట్టు పడింది. వర్షం కారణంగా కాలువల నీరు రోడ్లపై ప్రవహిస్తుంది. అదేవిధంగా పలు కాలనీలలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది.

## ఘనంగా ఉమామహేశ్వర స్వామి కల్యాణం




**బనగానపల్లె జూన్ 23 రిపబ్లిక్ న్యూస్**
బనగానపల్లె మండలంలోని యాగంటి ఉమామహేశ్వర స్వామి క్షేత్రంలో మాసశివరాత్రి సందర్భంగా ఉమామహేశ్వరస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించా రు. మాసశివరాత్రి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాతపాడు సర్పంచ్ మహేశ్వర రెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సమాచార శాఖ డీఐపిఆర్వో గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్.పురుషోత్తం!



**నంద్యాల ప్రతినిధి, జూన్ 23, రిపబ్లిక్ న్యూస్ :**
సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి (డీఐపిఆర్వో)గా సిహెచ్. పురుషోత్తం సోమవారం పూర్తి అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లాలో డిపిఆర్ఓ గా విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం సాధారణ బదలీపై నంద్యాల జిల్లాకు రావడం జరిగిందన్నారు. ఈ జిల్లాలో డీఐపిఆర్వోగా బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సలహాలు, సూచనలు పాటిస్తూ.. శాఖా పరంగా, జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తామన్నారు. కార్యాలయంలో అందరూ బాధ్యతాయుతంగా కలిసికట్టుగా కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లా అభివృద్ధిలో తమవంతు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన డీఐపిఆర్వోకు అభినందనలు తెలియజేశారు.

# నందీశ్వర స్వామికి ప్రదోష కాల విశేషాభిషేకం

**- సుగంధ ద్రవ్యాలతో శాస్త్రోక్తంగా పూజలు - నందీశ్వర అభిషేకాన్ని తిలకించిన వేలాది భక్తులు**





**మహానంది, జూన్ 23,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో కొలువైన శ్రీ నందీశ్వర స్వామి వారికి బహుళ త్రయోదశి పురస్కరించుకొని సోమవారం ప్రదోష కాలంలో అభిషేక పూజలు నిర్వహించారు. ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని, సుబ్బారెడ్డి, అర్చకులు మూలస్థానం సుబ్బయ్య శర్మ, అర్చకులు ముందుగా పీఠార్చన, ద్రవ్య పూజలు జరిపారు. అనంతరం నందీశ్వర స్వామికి సుగంధ ద్రవ్యాలతో, గంధం, చందనం, పంచామృతం, గంగాజలం, సుగంధ పరిమళ ద్రవ్యాలతో పాటు జలాభిషేకం, పాలాభిషేకం, సుగంధ ద్రవ్యాభిషేకం పూజలు జరిపారు. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు ఆర్జిత సేవా టికెట్ల ద్వారా నందీశ్వర అభిషేకం పూజల్లో పాల్గొన్నారు.

# పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేయాలి : ఏపీ రైతు సంఘం




**బనగానపల్లె జూన్ 23 రిపబ్లిక్ న్యూస్**
పొగాకున ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఎపి. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి సుబ్బరాయుడు డిమాండ్ చేశారు సోమవారం మండలంలోని కైప, అప్పలాపురం, టంగుటూరు గ్రామాలలో పొగాకు రైతులతో ఎపి. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి సుబ్బరాయుడు, బేతంచెర్ల రైతుసంఘం మండల కార్యదర్శి పి. రామ మోహన్ ఆధ్వర్యంలో పొగాకు రైతులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈనెల 24న నంద్యాల కలెక్టరేట్ ముందు పొగాకు రైతుల ధర్నా కరపత్రాలను విడుదల చేశారు . కరపత్రాలను రైతులకు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 24 వతేది నంద్యాలజిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పొగాకు కొనుగోలు కేంద్రం ను ఏర్పాటు చేయాలని ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు పొగాకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కైప ప రైతులు నజీర్ బాష, ఎస్ మద్దిలేటీ, కె సంజన్న టి గోపాల్, మద్దయ్య, కిట్టు, మత్తయ్య, అప్పలా పురం ముక్క మల్ల రామ సుబ్బారెడ్డి, కె. సుబ్బారెడ్డి కడియం సత్య రాజు, రంగా రెడ్డి కె రమేష్, సుధాకర్ టంగుటూరు ఎస్. రంగారెడ్డి, శశిరుద్దిన్, సుందర్ రెడ్డి, సురేష్ రెడ్డి, బాణం సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అన్నమయ్య జిల్లాకు బదిలీపై వెళ్తున్న సమాచార శాఖ

# డిఐపిఆర్ఓ మల్లికార్జునయ్యకు ఘనంగా వీడ్కోలు

**డిఐపిఆర్ఓ పురుషోత్తం : సేవలు సంతృప్తి నిచ్చాయి -డిఐపిఆర్ఓ మల్లికార్జునయ్య**



**నంద్యాల ప్రతినిధి, జూన్ 23, రిపబ్లిక్ న్యూస్ :**
నూతనంగా నంద్యాల జిల్లా ఏర్పడినప్పటి నుంచి డిపిఆర్ఓగా మరియు ఇన్చార్జి డిఐపిఆర్ఓగా సమర్ధవంతంగా పనిచేసి అన్నమయ్య జిల్లాకు బదిలీ అయిన జే.మల్లికార్జునయ్యకు నంద్యాల జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సిబ్బంది సోమవారం కలెక్టరేట్లోని ఆ శాఖ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లికార్జునయ్య నుంచి నూతనంగా డిఐపిఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్.పురుషోత్తం, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, పబ్లిసిటీ అసిస్టెంట్లు ఆంజనేయులు, ఇష్తాకర్ అహ్మద్, ఇతర అధికారులు, సిబ్బంది డిఐపిఆర్ఓ మల్లికార్జునయ్య చేసిన సేవలను కొనియాడారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని వివరించారు. డిపిఆర్ఓ ఇక్కడ పనిచేసిన కాలంలో సమాచార శాఖకు అటు జిల్లా ఉన్నతాధికారులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు వచ్చిందని, అలాగే శాఖలోని ఉన్నతాధికారుల మన్ననలు కూడా అందుకున్నారని ప్రశంసించారు.
ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న డిఐపిఆర్ఓ మల్లికార్జునయ్య మాట్లాడుతూ.... నూతన జిల్లాలో ఒడిదుడుకులను అధిగమించి జిల్లా ఉన్నతాధికారులు, డిఐపిఆర్ఓ, సిబ్బంది, మీడియా మిత్రుల సహకారంతో సమాచార శాఖలో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించగలిగానన్నారు. ప్రతీఒక్కరి సహకారం వల్లే విజయవంతంగా విధులను నిర్వహించామని, ఇక్కడ చేసిన సేవలు ఎంతో సంతృప్తినిచ్చాయని, ఇందుకు సమష్టి కృషే కారణమని పేర్కొన్నారు. కష్టపడి పనిచేస్తే ఎవరికైనా గుర్తింపు వస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా శాఖాపరంగా తన అనుభవాలను సిబ్బందితో పంచుకున్నారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన అధికారులకు, సిబ్బంది, మీడియా మిత్రులు ప్రతీ ఒక్కరికీ ఈ సందర్భంగా పేరుపేరునా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించండి

**పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రజల అభిప్రాయాలు సేకరించండి -పిజిఆర్ఎస్ కు 325 దరఖాస్తులు**






**నంద్యాల ప్రతినిధి, జూన్ 23, రిపబ్లిక్ న్యూస్ :-**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా రెవిన్యూ అధికారి డి. రాము నాయక్ జిల్లా అధికారులను సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి డి. రాము నాయక్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా అధికారులను సూచించారు. అదే రీతిలో ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులను వితిన్ ఎస్ఎల్ ఏ లోగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ లో ఉన్న పరిష్కరించిన ఫిర్యాదుదారుల అభిప్రాయ సేకరణ కూడ త్వరితగత్తిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో రీఓపెన్ అయిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బియాండ్ ఎస్ఎల్ఎలో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు ఆర్డీవోలు తాసిల్దారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అదే విధంగా పెండింగ్ ఉన్న ఆడిట్ కేసులను పూర్తి చేయాలన్నారు. గ్రామ సచివాలయ సర్వీసులకు సంబంధించి ఆధార్ సీడింగ్ త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు పెండింగులో ఉన్న మన మిత్రకు సంబంధించిన నమోదు కూడా పూర్తి చేయాలని సూచించారు.
ఇంకా ఈ కార్యక్రమంలో 325 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఏల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com